బుధ వారం
05-04-2023
సంపుటి - 08,
సంచిక - 288
పేజీలు - 4
వెల రూ. 5/-
Telangana
Andhra Pradesh
CEO & Editor : G. PRUDHVIRAJ

RNI NO: TELTEL/2016/73311
www.samasamajam.in

# సమ సమాజం

SAMA SAMAJAM TELUGU DAILY
తెలుగు దిన పత్రిక

❍ Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Warangal, Medak, Karimnagar, Kammam, Vishakapatnam, Vijayawada, Ongole

## వరంగల్‌లో హిందీ టెన్త్ పేపర్ లీక్

### వాట్సాప్ గ్రూపుల్లో ఉదయమే ప్రత్యక్షం

- లీక్ కాదని సమర్థించుకున్న డిఇవో
- లీక్ వార్తలపై చర్య తీసుకోవాలని మంత్రి సబిత ఆదేశం



**హైదరాబాద్,ఏప్రిల్4(సమసమజాం):** తెలంగాణలో క్వశ్చన్ పేపర్ లీక్స్ కలకలం రేపుతున్నాయి. టీఎస్‌పీఎస్‌సీ నుంచి పదో తరగతి పరీక్షల వరకు పేపర్ లీక్స్ వ్యవహారం రాష్ట్ర వ్యాప్తంగా పెను సంచలనంగా మారింది. పదో తరగతి పరీక్షలు ప్రారంభమైన మొదటిరోజే తెలుగు పేపర్ లీక్ అయిన విషయం తెలిసిందే. రెండు రోజు మంగళవారం కూడా హిందీ పేపర్ లీక్ అవ్వడం పెను సంచలనానికి దారితీసింది. హిందీపేపర్ లీక్‌తో తెలంగాణ పదోతరగతి పరీక్షలు రెండోరోజూ వార్తల్లోకి వచ్చాయి. తొలిరోజు వికారాబాద్ జిల్లా తాండూరులో తెలుగు పేపర్ లీక్ అవ్వగా.. మంగళవారం వరంగల్ జిల్లాలో హిందీ పేపర్ లీక్ అయింది. హిందీ క్వశ్చన్ పేపర్ ఉదయం 9.30కే బయటకు వచ్చినట్లు వరంగల్ అధికారులు గుర్తించారు. పరీక్ష ప్రారంభమైన కొద్ది సేపటికే హిందీ పేపర్ లీక్ అయినట్లు పేర్కొంటున్నారు. లీక్ అయిన హిందీ పేపర్ వాట్సాప్ గ్రూప్‌లలో చక్కర్లు కొడుతోంది. అయితే, ఇది లీక్ కాదు, జస్ట్ సర్క్యులేట్ అంటూ అధికారులు పేర్కొంటున్నారు. అసలు పేపర్లు బయటకు ఎలా వస్తున్నాయో మాత్రం మిస్టరీగా మారింది. కాగా.. వరుసగా పేపర్లు లీక్ అవుతుండటంతో అటు విద్యార్థులు.. తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. తెలంగాణలో పేపర్ లీకులు కలకలం రేపుతున్నాయి. హిందీ పేపర్ లీక్ వార్తలపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. హిందీ పేపర్ లీక్ పై వరంగల్ జిల్లా డీఈవో వాసంతి స్పందించారు. ఇవన్ని వదంతులే అని కొట్టిపారేశారు.దీనిపై పోలీస్ కమిషనర్ కు కంప్లయింట్ చేస్తామని తెలిపారు. పదో

3వ పేజీలో...

## బిజెపిలో మున్నాభాయ్ ఎంబిబిఎస్‌లు

### ఇద్దరు ఎంపిలకు సంబంధించి ఫేక్ సర్టిఫికెట్లు
### వారిపై స్పీకర్ చర్య తీసుకోవాలంటూ కెటిఆర్ ట్వీట్



**హైదరాబాద్,ఏప్రిల్4(సమసమజాం):** మంత్రి కేటీఆర్ సంచలన ట్వీట్ చేశారు. బీజేపీ నేతలపై మంత్రి కేటీఆర్ సంచలన ట్వీట్ చేశారు. ఆ పార్టీలో అనేకమంది మున్నాభాయ్ ఎంబీబీఎస్‌లు ఉన్నారని యెద్దేవా చేశారు. తెలంగాణ కు చెందిన ఇద్దరు ఎంపీలవి కూడా పేక్ సర్టిఫికెట్లే అన్న ఆరోపణలు వస్తున్నాయని గుర్తుచేశారు. అవి రాజస్థాన్ , తమిళనాడు యూనివర్సిటీల నుంచి సంపాదించినట్లు తెలుస్తోందన్నారు. ఇది నేరం కాదా?... అంటూ కేటీఆర్ ప్రశ్నించారు. ఎలక్షన్ అఫిడవిట్ లో తప్పుడు సర్టిఫికెట్లు పొంది గెలవడం నేరమే కదా అని అన్నారు. దీని ఆధారంగా ఆ ఇద్దరు ఎంపీలను ఎందుకు డిస్క్వాలిఫై చేయరని ప్రశ్నిస్తూ కేటీఆర్ ట్వీట్ చేశారు. ప్రస్తుతం కేటీఆర్ చేసిన ట్వీట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇటీవల ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విద్యార్హతలకు సంబంధించిన సర్టిఫికెట్‌పై.. అలాగే కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ పై అనర్హత వేటు వేయడంపై దేశవ్యాప్తంగా

3వ పేజీలో...



## అణగారిని వర్గాల ఆశాజ్యోతి


### నిఖార్సయిన దళితబంధు..బాబూ జగ్జీవన్ రామ్

**పాట్నా, ఏప్రిల్ 4 (సమ సమాజం):** బాబుజీగా ప్రసిద్ది చెందిన జగ్జీవన్ రామ్ అంటరానివారి శ్రేయస్సు కోసం తన జీవితాన్ని అంకితం చేసిన దళితబంధుగా చెప్పుకోవాలి. చరణ్‌సింగ్ తరవాత ఆయనకు ప్రధాని అయ్యే అవకాశం వచ్చినా ఎందుకనో ఆనాటి పరిస్థితులు అనుకూలించలేదు. అలా జరిగివుంటే ఓ దళితుడు దేశ ప్రధాని అయ్యారన్న చరిత్ర ఉండేది. ఒక సామాన్య రైతు కుటుంబంలో 1908 ఏప్రిల్ 5న బాబూ జగ్జీవన్ రామ్ పుట్టారు. ఆయన తండ్రి శోబీరామ్, తల్లి వసంతిదేవి. బీహార్‌లోని షాహాబాద్( ఇప్పుడు భోజ్‌పూర్) జిల్లాలోని చంద్వా అనే చిన్న గ్రామంలో ఆయన జన్మించారు. ఆయనకు అన్నయ్య సంత్ లాల్ తోపాటు ముగ్గురు అక్కచెల్లెళ్లు ఉన్నారు. మాజీ స్పీకర్ మీరా కుమార్ స్వయాన ఆయన కూతురే. 1936-1986 మధ్య 50 సంవత్సరాల పాటు నిరంతరాయంగా పార్లమెంటు సభ్యుడిగా ప్రపంచ రికార్డు సాధించారు. అత్యంత గౌరవనీయమైన దళిత నాయకులలో ఒకరైన అతను 1971 భారత-పాకిస్తాన్ యుద్ధంలో భారత రక్షణ మంత్రిగా పనిచేశారు. బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన పోరాటాల్లో జగ్జీవన్ రామ్ ఉత్సాహంగా పాల్గొనే వారు. సామాజిక సమానత్వంపై అందరినీ చైతన్య పరిచేందుకు 1934లో ఆలిండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్, అఖిల్ భారతీయ రవిదాస్ మహాసభలకు పునాది వేశారు. 1935 అక్టోబర్ 19న దళితులకు ఓటు హక్కు కోసం హమ్మండ్ కమిషన్ ముందు వాదనలు వినిపించారు. బ్రిటిష్? అధికారులపై అసమ్మతి చర్యలతో 1940లో అరెస్ట్?అయ్యారు. రాజ్యాంగ సభలో సభ్యుడిగా

2వ పేజీలో...

## వీధి కుక్కల బీభత్సం

### అదనపు కలెక్టర్‌పై దాడి
### ఆలస్యంగా వెలుగులోకి



**సిద్దిపేట,ఏప్రిల్4(సమసమజాం):** కలెక్టరేట్ వద్ద వీధి కుక్కలు బీభత్సం సృష్టిస్తున్నాయి. అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి తోపాటు మరో ఇద్దరిపై కుక్కలు దాడి చేశాయి. కలెక్టర్ పెంపుడు కుక్క కూడా తీవ్రంగా గాయపడింది. ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. శ్రీనివాసరెడ్డి క్వార్టర్స్ ఆవరణలో వాకింగ్ చేస్తుండగా ఆయనపై కుక్కలు దాడిచేశాయి. ఈ ఘటనలో ఆయనకు తీవ్రగాయాలు అయ్యాయి. వెంటనే శ్రీనివాసరెడ్డిని ఆస్పత్రికి తరలించారు. అదే రోజు రాత్రి మరో వ్యక్తిని, కలెక్టర్ పెంపుడు కుక్కపై వీధి కుక్క దాడి చేసింది. ఈ నెల 1వ తేదీ శనివారం సాయంత్రం అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి తన ఇంటి వద్ద వాకింగ్ చేస్తుండగా.. వీధి కుక్కలు దాడి చేశాయి. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన శ్రీనివాసరెడ్డిని సిద్దిపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. సిద్దిపేటలో ఇటీవల కాలంలో వీధి కుక్కల సంచారం బాగా పెరిగిపోయింది. మొన్ననే ఓ అమ్మాయిని వీధి కుక్కలు దాడి చేసిన ఘటన మరువకమేందే ఈ ఘటన జరగడంతో ప్రజలు భయభ్రాంతులకు గురౌతున్న పరిస్థితి కనిపిస్తోంది. వీధి కుక్కలను తొలగించడానికి అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

## తెలంగాణ యువత కోసం పోరాడుదాం

### టీ సేఫ్ ఉద్యమం చేద్దాం : షర్మిళ





- కోదండరామ్‌ను కలిసిన వైఎస్ షర్మిల
- పార్టీలో చర్చించి నిర్ణయిస్తామన్న ప్రొఫెసర్

**హైదరాబాద్,ఏప్రిల్4(సమసమజాం):** తెలంగాణ యువత, విద్యార్థుల భవిష్యత్ కోసం కలసి పనిచేద్దామని వైఎస్‌ఆర్‌టీపీ అధ్యక్షురాలు షర్మిల అన్నారు. ఈ మేరకు టీజేఎస్ అధ్యక్షుడు కోదండరాంను నాంపల్లిలోని టీజేఎస్ పార్టీ కార్యాలయంలో కిలిసారు. ఈ సందర్భంగా టీఎస్పీఎస్సీ పేపర్ లీక్ , నిరుద్యోగులకు న్యాయం జరిగే వరకు కలసి పోరాటంపై చర్చలు జరిపినట్లు సమాచారం. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ.. నిరుద్యోగ సమస్య యువతను పట్టి పీడిస్తోందన్నారు. అందరం కలిసికట్టుగా పనిచేస్తే మంచిదని తన అభిప్రాయమన్నారు. టి సేవ్ ఫోరం పేరుతో అందరం కలిసి పోరాడుదామని పిలుపిచ్చారు. నిరుద్యోగులకు భరోసా కోసమే టి సేవ్ ఫోరమ్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇప్పటికే ఆమె బండి సంజయ్, రేవంత్ రెడ్డిలకు కూడా కలసి పనిచేయాలన్న ప్రతిపాదన ఇచ్చారు. తాజాగా ఆమె కోదండరామ్‌ను కలిశారు. షర్మిల వ్యాఖ్యలపై కోదండరాం సానుకూలంగా స్పందించారు. పార్టీలో చర్చించి నిర్ణయం చెబుతానన్నారు. కోదండరాం మాట్లాడుతూ.. నిరుద్యోగుల తరపున కలిసి కట్టుగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎవరితో కలిసి పోవాలనేది తమ రాష్ట్ర కమిటీ నిర్ణయం తీసుకుంటుందన్నారు. ఎవరితో కలిసి ఎలా పోరాటంలో ముందుకు వెళ్ళాలనేది రాష్ట్ర కమిటీలో చర్చించుకుంటా మన్నారు. రాష్ట్రంలో పేపర్ల లీకేజీ విద్యార్థుల్లో గందరగోళం నెలకుంటోందన్నారు. విద్యార్థుల్లో టెన్షన్ మొదలయ్యిందని.. ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో అడుకుంటుందని కోదండరాం మండిపడ్డారు. 10వ తరగతికి సంబంధించి నిన్న ఒకటి, మంగళవారం మరొకటి పేపర్ లీక్ కావడం ప్రభుత్వ నిర్లక్షమేనని దుయ్యబట్టారు. ఇవాళ సాయంత్రం అఖిలపక్ష ప్రతినిధులతో సమావేశం నిర్వహిస్తున్నామని.. భవిష్యత్ కార్యాచరణపై చర్చిస్తామని కోదండరాం స్పష్టం చేశారు.

### సీపీఎం ఆఫీస్ లోనే తమ్మినేని వర్సెస్ షర్మిల !

నిరుద్యోగుల సమస్యలపై ఉమ్మడి పోరాటం చేద్దామని షర్మిల అన్నీ ప్రతిపక్ష పార్టీల నాయకులకు ఫోన్లు చేస్తున్నారు. ఈక్రమంలో ఆమె ఫోన్ కాల్ పై సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం.. ఓ వైపు ఆమెతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని ప్రకటిస్తూనే మరో వైపు ఆమె పై నిప్పులు చెరిగారు. షర్మిలకు మోడీ, అదానీ గుర్తుకు రావడం లేదా అని మండిపడ్డారు. గతంలో మేము ఎన్నో సార్లు ఉద్యమాల్లో కలిసి రండి అని పిలిచినప్పుడు షర్మిల ఎందుకు స్పందించలేదని నిలదీశారు. ఆమె రాజకీయ నాటకాలు మానుకోవాలన్నారు. బీఆర్ఎస్ తో ఎన్నికల్లో కలుస్తామా లేదా అనేది చర్చ లేదన్న తమ్మినేని.. సీపీఐ, సీపీఎం రెండు కలిసి పని చేయడానికి నిర్ణయించుకున్నట్లు ప్రకటించారు. ఏప్రిల్ 9న ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ లో ఆత్మీయ సమ్మేళనం

3వ పేజీలో...

## బిఆర్ఎస్‌తో పొత్తు ఉండదు

### కెసిఆర్‌ది ధృతరాష్ట్ర కౌగిలి

- తన బొందిలో ప్రాణం ఉండగా జరగదు
- పొత్తులపై మాట్లాడితే చర్యలు తప్పవు
- లక్షకోట్ల ఆస్తుల ఆసామి సిఎం కెసిఆర్
- పరీక్షల రద్దు కాదు..కెసిఆర్ ప్రభుత్వాన్నే రద్దు చేయాలి
- పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్,ఏప్రిల్4(సమసమజాం):** తాను అధ్యక్షుడిగా ఉన్నంత కాలం బీఆర్ఎస్ తో పొత్తు పెట్టుకునే ప్రసక్తే లేదని పీసీస చీఫ్ రేవంత్ రెడ్డి తేల్చి చెప్పారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పొత్తుపై పీసీస చీఫ్ రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బీఆర్ఎస్ తో పొత్తు ఉండదని వెల్లడించారు. మాఫీయాతో కాంగ్రెస్ ఎప్పటికీ చేతులు కలపదన్నారు. తెలంగాణలో ధృతరాష్ట్ర కౌగిలికి తాము సిద్ధంగా లేమని స్పష్టం చేశారు. తెలంగాణ ఖచ్చితంగా కాంగ్రెస్ ప్రభుత్వమే వస్తుందని రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ కు ఈ సారి ప్రజలు 80 సీట్లు కట్టబెడతారని చెప్పారు. ఈసారి కేసీఆర్ కు 25 కంటే ఎక్కువ సీట్లు

3వ పేజీలో...

## మార్కెట్లో కల్తీ వస్తువులు కలకలం

### సీజ్ చేసిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు



**హైదరాబాద్,ఏప్రిల్4(సమసమజాం):** మార్కెట్లో కల్తీ వస్తువులు కలకలం రేపుతున్నాయి. కొందరు దళారులు నకిలీ వస్తువులను అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు. నకిలీ వస్తువులను కస్టమర్లకు అంటగడుతున్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. మార్కెట్లో వ్యాపారులు అమ్ముతున్న వస్తువులు కల్తీవా? లేక అసలు వస్తువులా? అనేది పోలిక లేకుండా తయారు చేస్తున్నారు. కల్తీ నూనెలు, కల్తీ ఛాయ్ పత్తా, షాంపు లాంటి నకిలీ వస్తువులు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. లేటెస్ట్‌గా 16 లక్షలు విలువ చేసే నకిలీ నిత్యావసర సరుకులను వెస్ట్ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు సీజ్ చేశారు. గోడౌన్ లో నాసిరకం సరుకు స్టోర్ చేసిననట్లు గుర్తించిన పోలీసులు పక్కా సమాచారంతో తనిఖీలు చేసి నలుగురిని అరెస్ట్ చేశారు. అజయ్, సయ్యద్ ఇమ్రాన్, పుఖ్రా రాజ్ పురోహిత్, ప్రేమ్ రాజ్ పురోహిత్ లను అరెస్ట్ చేశారు. నిత్యావసర వస్తువులు కల్తీ చేయడం చూసి అధికారులు, పోలీసులు విస్తుపోయారు

## 14న అంబేద్కర్ విగ్రహావిష్కరణ

### ఏర్పాట్లపై కెసిఆర్ సమీక్ష



**హైదరాబాద్,ఏప్రిల్4(సమసమజాం):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ ఏర్పాట్లపై ముఖ్యమంత్రి కేసీఆర్ సమీక్ష నిర్వహించారు. అందుబాటులో ఉన్న మంత్రులు, అధికారులతో కేసీఆర్ సమీక్షిస్తున్నారు. హుస్సేన్ సాగర్ తీరంలోని ఎన్టీఆర్ గార్డెన్ వద్ద 125 అడుగుల ఎత్తులో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్న సంగతి తెలిసిందే. అంబేద్కర్ విగ్రహా ఏర్పాట్లు చివరి దశకు చేరుకున్నాయి. ఈ నెల 14న దేశంలోనే అతిపెద్దదైన 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిం చాలని తెలంగాణ కేబినెట్ నిర్ణయించిన సంగతి తెలిసిందే. రాష్ట్ర వ్యాప్తంగా దళిత బిడ్డలను హైదరాబాద్‌కు పిలిపించి.. లక్షలాది మంది మధ్య అంబేద్కర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని పండుగలా నిర్వహించనున్నారు. అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ అనంతరం భారీ బహిరంగ సభ నిర్వహించే అవకాశం ఉంది. ఇదిలావుంటే అంబేద్కర్ విగ్రహ పనులు పూర్తి కావచ్చాయని మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. 14న ఘనంగా ఆవిష్కరణ జరుగనుందని అన్నారు. ఇకపోతే

3వ పేజీలో...

## సంపాదకీయం

# కేసీఆర్‌పై అక్కస్సుతో పుకార్లు..షికారు !

తెలంగాణ ఎన్నికలతో పాటు సార్వత్రిక ఎన్నికలు రాబోతున్న తరుణంలో పుకార్లు షికారు చేస్తున్నాయి. వింతలు విశేషాలు ప్రచారం అవుతున్నాయి. అధికార పక్షం విపక్ష నేతలను అవినీతి కేసుల్లో తోసేస్తోంది. విపక్షాలు కూడా ఐక్యత ప్రదర్శించడం లేదు. ఈ క్రమంలో తాజాగా కెసిఆర్ వ్యాఖ్యానించినట్లుగా ప్రముఖ జర్నలిస్ట్ రాజ్‌దీప్ సర్దేశాయ్ బయటపెట్టిన ఓ వీడియో ఇప్పుడు వైరల్‌గా మారింది. అందులో కెసిఆర్ తానే ప్రచార ఫ్రంట్‌లైన్‌లో ఉండాలని కోరుకుంటున్నట్లు..అందుకు అయ్యే ఖర్చు భరిస్తానని చెప్పడం జరిగింది. అయితే




ఇందులో నిజానిజాలు ఎంతవరకు అన్నది పెరుమాళ్లకు ఎరుక. కానీ ఈ ఒక్క వీడియో విపరీతంగా సామాజిక మాధ్యమాల్లా ప్రచారం అవుతోంది. కెసిఆర్ దేశ ఎన్నికలను భరించేంతగా సంపాదించారన్న వార్త ఒకటి ఇప్పుడు ప్రచారం సాగుతోంది. ఇదిగో తోక అంటే అదిగో పులి అన్న చందాన ఇప్పుడు దేశంలో ఈ వార్త ప్రచారం సాగడం చూస్తే..ఆశ్చర్యం కలిగించక మానదు. ఇందులో కెసిఆర్ తన అనుచరులతో అన్నట్లుగా చేసిన వ్యాఖ్యలను మాత్రమే రాజ్‌దీప్ సర్దేశాయ్ ఉటంకించారు. నిజానికి ఇలాంటి వాటికి ఆధారాలు చూపలేం. ఔననలేం..కాదనలేం. కానీ వ్యతిరేక ప్రచారాలకు మాత్రం బాగా ఉపయోగించవచ్చు. ఇప్పటికే బిఆర్ఎస్‌తో దేశ రాజకీయాల్లో అడుగు పెట్టిన కెసిఆర్‌కు ఈ వ్యాఖ్యలు అనుకూలంగానూ పని చేస్తాయి..వ్యతిరేకంగానూ పనిచేస్తాయి. బీజేపీ వ్యతిరేక పక్షాల ఎన్నికల ఖర్చు మొత్తాన్ని తాను భరిస్తానని కేసీఆర్ అన్నట్లు రాజ్‌దీప్ సర్దేశాయ్ చెప్పినా.. బహిరంగంగా మాత్రం బీఆర్ఎస్ అధినేత ఎక్కడా ఈ విషయాన్ని ప్రకటించలేదు. ఒకవేళ అంతర్గతంగా కేసీఆర్ ఈ నిర్ణయం తీసుకుంటే.. ఇప్పటికే ప్రచారంలోకి వచ్చేవి. ఒకవేళ ఆయన నాయకత్వాన్ని అంగీకరించే పక్షంలో ఆయా పార్టీలు కూడా ఇందుకు అనుగుణంగా ఒక కార్యాచరణను ప్రకటించేది. ఆయా పార్టీలు ఆయనకు మద్దతుగా నిలిస్తే మాత్రం రూ.వేల కోట్లు ఖర్చు చేయాల్సి ఉంటుందనే అభిప్రాయాలు కూడా వ్యక్తమవుతున్నాయి. ఈ ఖర్చును కెసిఆర్ భరిస్తానని ధైర్యం ఇస్తే...విపక్షాలు కలిసేందుకు అభ్యంతరాలు ఉండకపోవచ్చు. ఒకవేళ కెసిఆర్ ఈ సందేశాన్ని ఇవ్వదలిచారా అన్నది కూడా తెలియదు. ఇప్పటికే 2019 సార్వత్రిక ఎన్నికల్లోనూ కేసీఆర్ భారీగా డబ్బులు ఖర్చు చేసినట్లు ప్రచారం ఉంది. కేసీఆర్.. ఇప్పుడు జాతీయ పార్టీగా కేంద్రంలో అధికారాన్ని దక్కించుకోవాలని గట్టిగా పనిచేస్తున్నందున విపక్షాలకు ధైర్యం కోసం ఇలా చెప్పారా అన్న అనుమానాలను కూడా రాజకీయ విశ్లేషకులు వ్యక్తీకరి స్తున్నారు. వచ్చే లోకసభ ఎన్నికల్లో దేశ వ్యాప్తంగా విపక్ష పార్టీలకు అయ్యే ఎన్నికల ఖర్చును మొత్తం తానే భరించేందుకు బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ సిద్ధమయ్యారన్న ప్రచారంలో నిజమెంత అన్నది పక్కన పెడితే ఇది ఓ రకంగా ఆయనకు ప్రచారానికి బాగా పనికి వస్తుంది. ప్రముఖ జర్నలిస్ట్ రాజ్‌దీప్ సర్దేశాయ్ బయటపెట్టిన ఓ వీడియో సందేశంలో మిగా ఏం మాట్లాడారన్నది తెలియడం లేదు. టిఆర్ఎస్‌ను బిఆర్ఎస్‌గా మార్పు చేసిన కేసీఆర్.. ఎక్కువ ఫోకస్ ఈ మధ్య మహారాష్ట్ర పై పెట్టారు. నిజానికి మోదీ వ్యతిరేక కూటమి కోసం కెసిఆర్ తంటాలు పడుతున్నారు. తనను చైర్మన్‌గా నిర్ణయిస్తే.. 2024 ఎన్నికల్లో క్యాంపెయిన్ కోసం దేశవ్యాప్తంగా విపక్ష పార్టీలకు తాను ఆర్థికంగా అండగా నిలబడతాన్న సందేశం మాత్రం ఇచ్చారు. కెసిఆర్ తన సహచర నేతలతో ఓ ప్రైవేటు సమావేశంలో ఈ విషయం చెప్పారని ఆ వీడియోలో రాజ్‌దీప్ పేర్కొన్నారు.ఇప్పుడీ సందేశం బిజెపికి నేతలకు అస్త్రంగా ఉపయోగ పడనుంది. ఇప్పటికే లిక్కర్ స్కామ్, కాళేశ్వరం తదితర వ్యయహారాల్లో కోట్లు కొల్లగొట్టాడని అంటున్న వీరికి..ఇదో ప్రచారాస్త్రంగా మారనుంది. జాతీయ స్థాయిలో ప్రతిపక్షాలను తానే ముందుండి నడిపించాలని కెసిఆర్ నిజంగానే ప్రయత్నించారు. అందులో ఎలాంటి అనుమానం లేదు. విపక్షాలను కలిసి నడుద్దామని పిలుపునిచ్చారు. కానీ ఏ ఒక్కరూ ముందుకు రావడం లేదు. విపక్షాల కూటమికి తానే నాయకుడిని కావాలని కేసీఆర్ కోరుకుంటున్న విషయం తెలిసిందే. ఇందుకోసం దేశవ్యాప్తంగా మోదీకి వ్యతిరేకంగా కలిసొచ్చే పార్టీలను కూడగట్టాలని ఆయన కొంతకాలంగా ప్రయత్నిస్తున్నారు. ఈ నేపథ్యంలో రాజ్‌దీప్ సర్దేశాయ్ వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. అయితే విపక్ష పార్టీల నేతలు తమ కూటమికి కేసీఆర్‌ను చైర్మన్‌గా చేయడానికి కాంగ్రెస్, తృణమూల్, శరద్ పవార్ తదిర పార్టీల వారు ఇష్టపడతారా అన్నదే అసలు సమస్య. ప్రస్తుతం ఉన్న విపక్ష పార్టీల నేతలు ఆయన ప్రతిపాదనను వారు ఆమోదిస్తారా? కేసీఆర్‌ను సమానుల్లో ప్రథముడిగా అంగీకరిస్తారా? అన్నది తేలాల్సి ఉందని కూడా రాజ్‌దీప్ వ్యాఖ్యానించారు. దేశవ్యాప్తంగా మోదీకి వ్యతిరేకంగా కలిసొచ్చే పార్టీలను కూడగట్టాలని కేసీఆర్ ప్రయత్నిస్తున్న విషయం తెలిసిందే. అదే ప్రయత్నంలో పశ్చిమ బెంగాల్, బిహార్, మహారాష్ట్ర తదితర రాష్ట్రాలకు స్వయంగా వెళ్లారు. తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి, బెంగాల్ సీఎం మమతా బెనర్జీ, బిహార్ సీఎం నితీశ్‌కుమార్‌లను కలిసి మాట్లాడారు. కర్ణాటకకు చెందిన జేడీఎస్ నేత, మాజీ సీఎం కుమారస్వామిని అనేకమార్లు హైదరాబాద్‌కు రప్పించు కున్నారు. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లోనూ కుమారస్వామికి ఆర్థికసాయం చేస్తాననే మాట ఇచ్చినట్లు ప్రచారం జరిగింది. మరోవైపు మహారాష్ట్రలో బీఆర్ఎస్ తరపున బహిరంగ సభలనూ కేసీఆర్ నిర్వహించారు. మహారాష్ట్ర, కర్ణాటక లాంటి రాష్ట్రాల నుంచి వచ్చే నేతల కోసం ప్రత్యేక విమానం పంపించిన సందర్భాలు కూడా ఉన్నాయని చెప్పుకొంటున్నారు. అదే సమయంలో ఇటీవలి కాలంలో పవన్‌కళ్యాణ్‌కు కూడా కలిసి చర్చిం చారని అంటున్నారు. అయితే జరుగు తున్న పరిణామాలను గమనిస్తే మాత్ర ం రాజ్‌దీప్ సర్దేశాయ్ చెప్పిన విషయ ంపై విశ్వసనీయత పెరుగుతుందనేది పక్కకు పెడితే కేసీఆర్‌పై అక్కస్సుతో అనేక రకాల పుకార్లు బలపడుతు న్నాయి.



పృద్విరాజ్ గోసుకొండ
ఎడిటర్

# తెలంగాణలో అన్నీ లీకులే

కాళేశ్వరం మొదలు పరీక్షల వరకు లీకులు
చదువులకు పదవులకు సంబంధం ఏమిటి?
లీకులకు బాధ్యతగా కెటిఆర్, సబితలు రాజీనామా చేయాలి
దేశంలో ఖర్చు పెట్టే స్థాయికి కెసిఆర్ ఎలా వచ్చారు
మరోమారు విమర్శలు గుప్పించిన బండి సంజయ్
కెటిఆర్ విమర్శలపై మండిపడ్డ ఎంపి లక్ష్మణ్
ప్రధాని పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన బిజెపి నేతలు



**హైదరాబాద్,ఏప్రిల్4(సమసమజాం):** చదువుకు, పదవులకు ఎలాంటి సంబంధం లేదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అన్నారు. రాజ్యాంగంలో అలాంటి నిబంధన ఏదీ లేదన్నారు. సీఎం కేసీఆర్ పొలిటికల్ సైన్స్ సర్టిఫికేట్ ను బయటపెట్టాలని డిమాండ్ చేశారు. కవిత చదువుకుని లిక్కర్ స్కామ్ చేసిందని ఆరోపించారు. ఏప్రిల్ 8న హైదరాబాద్ లో ప్రధాని మోడీ పర్యటన ఉన్న క్రమంలో.. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, పరేడ్ గ్రౌండ్ లను బీజేపీ నేతలతో కలిసి సంజయ్ పరిశీలించారు. ఏప్రిల్ 4వ తేదీ మంగళవారం మోడీ పర్యటన ప్రాంతాల్లో రాష్ట్ర బీజేపీ అగ్రనేతలు అందరూ పరిశీలించారు. పేపర్ లీకులపై కేసీఆర్ ఎందుకు మాట్లాడటం లేదని సంజయ్ ప్రశ్నించారు. రాష్ట్రంలో పరీక్ష పేపర్ల లీకుల జాతర నడుస్తోందని బండి సంజయ్ విమర్శించారు. కాళేశ్రం, పరీక్ష పేపర్లు మొదలు అన్నీ లీకులేనని ఎద్దేవా చేశారు. కేసీఆర్ పాలనలో అన్నీ లీకేజీలేనని.. ఏ ఒక్క పరీక్ష సక్రమంగా నిర్వహించిన దాఖలాలు లేవన్నారు. వరస లీకులకు ప్రభుత్వం బాధ్యత వహించాలన్నారు. మంత్రులు కేటీఆర్, సబితా రాజీనామా చేయాలని సంజయ్ డిమాండ్ చేశార . తెలంగాణ రాకముందు కేసీఆర్ ఎట్లున్నడు.. ఇప్పుడు ఎట్లున్నడు.. ప్రతిపక్షాలకు పెట్టుబడి పెట్టే స్థాయికి కేసీఆర్ ఎలా ఎదిగారని ఆయన ప్రశ్నించారు. పదవులన్నీ కుటుబానికే కట్టబెట్టాడని అన్నారు. పదవుఉల లేకుండా ఉండలేరని అన్నారు. దేశంలో ఎన్నికలకు ఖర్చుపెట్టేంతంగా డబ్బు కేసీఆర్ ఎలా సంపాదించారని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజల నుంచి దోచుకున్న సొమ్ముతో దేశంలో రాజకీయాలు చేయాలని చూస్తున్నారని.. రాబోయే ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెబుతారని.. కేసీఆర్ కు రాజకీయ సమాధి కడతారని బండి సంజయ్ జోస్యం చెప్పారు. ఇదిలావుంటే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీపై మంత్రి కేటీఆర్ చేసిన విమర్శలను బీజేపీ ఎంపీ లక్ష్మణ్ తీవ్రంగా ఖండించారు. మోదీ చేస్తోన్న అభివృద్ధిని బీఆర్ఎస్ నేతలు కళ్ళుండి చూడలేని కబోదులని వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోదీ రాక సందర్భంగా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌ను బీజేపీ నేతలు పరిశీలించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ... ఉద్యోగాల పేరుతో లక్షల మంది యువతను మోసం చేసిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదే అని అన్నారు. ప్రధానమంత్రి మోదీకి ఎదురుపడటానికి బీఆర్ఎస్ నేతలకు ముఖం చెల్లటంలేదన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చలేని అసమర్థ ప్రభుత్వం తెలంగాణ సర్కార్ అని ఆయన మండిపడ్డారు. తెలంగాణ ప్రభుత్వం సహకరించకపోవటం వలనే కేంద్ర ప్రాజెక్టులు ఆలస్యం అవుతున్నాయని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రైల్వేశాఖ తెలంగాణకు భారీగా నిధులు కేటాయించిందన్నారు. తెలుగు రాష్ట్రాల అభివృద్ధి కోసం మోదీ కృషి చేస్తున్నారని చెప్పుకొచ్చారు. వందే భారత్ రైలు కోసం వివిధ రాష్ట్రాలు పోటీపడుతున్నాయన్నారు. తెలుగు రాష్ట్రాలకు రెండో వందే భారత్ రైలును ఇచ్చినందుకు మోదీకి కృతజ్ఞతలు తెలియజేశారు. 715 కోట్లతో సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ రూపురేఖలు మారనున్నాయన్నారు. ఈనెల 8న రాష్ట్రానికి రానున్న ప్రధాని మోదీ హైవేలకు శంకుస్థాపన చేయనున్నట్లు లక్ష్మణ్ పేర్కొన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈనెల 8న సికింద్రాబాద్‌కు రానున్న నేపథ్యంలో తెలంగాణ బీజేపీ నేతలు ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు. మంగలశారం ఉదయం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ను కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ,బండి సంజయ్ ,లక్ష్మణ్ తదితరులు పరిశీలించారు. ఈనెల 8న ప్రధాని మోదీసికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులకు శంకుస్థాపన చేయనున్నారు. అలాగే వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించనున్న నేపథ్యంలో కేంద్రమంత్రి, బీజేపీ నేతలు ఏర్పాట్లను పరిశీలించారు. ఏర్పాట్లపై రైల్వే అధికారులతో కిషన్ రెడ్డి రివ్యూ నిర్వహించి పలు సూచనలు చేశారు. అనంతరం పరేడ్ గ్రౌండ్స్‌లో ప్రధాని పాల్గొననున్న బహిరంగ సభ ఏర్పాట్లు చూడనున్నారు. కాగా.. మోదీ అధికారిక పర్యటనను తెలంగాణ బీజేపీ రాజకీయంగా ఉపయోగించుకోవాలని భావిస్తోంది. ఇందులో భాగంగానే ఎనిమిదిన పరేడ్ గ్రౌండ్స్‌లో ప్రధానమంత్రితో బహిరంగ సభను కమలం పార్టీ ఏర్పాటు చేసింది. ప్రధాని సభ కోసం జనసమీకరణపై బీజేపీ దృష్టి సారించింది

# ఎవరి లొల్లి వారిదే !

వచ్చే అసెంబ్లీ ఎన్నికల కోసం నేతల కుస్తీ ● ఆత్మీయ సమ్మేళనాలతో ఏకతాటిపైకి బిఆర్ఎస్ నేతలు




**హైదరాబాద్,ఏప్రిల్4(సమసమజాం):** అసెంబ్లీ ఎన్నికలను అన్ని పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నాయి. ఈ క్రమంలో అన్ని పార్టీలు పాదయాత్రల పేరుతో పలకరింపులు చేస్తున్నారు. కాంగ్రెస్ పలకరింపులు, బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాలు, బిజెపి కార్నర్ మీటింగ్‌లతో బిజీగా ఉంది. ఎన్నికల కోసం కెసిఆర్ ఇప్పటికే సర్వే చేయించి ధీమాగా ఉన్నట్లు సమాచారం. కొఇచోట్ల అభ్యర్థులను మారుస్తారని కూడా అంటున్నారు. ముచ్చటగా మూడోసారి గెలిచేది తామేనని కెటిఆర్ ఇటీవల ధీమా ప్రకటించారు. అన్ని పార్టీలు బలమైన అభ్యర్థుల గురించి ఆయన సర్వే చేయిస్తున్నట్లు తెలుస్తున్నది. నియోజకవర్గానికి ఇద్దరు ముగ్గురు వ్యక్తులను నియమించి అభ్యర్థుల స్థితిగతులపై ఆరా తీయిస్తున్నారని సమాచారం. ఈ క్రమంలో అధికారంలోకి వచ్చేందుకు అన్ని పార్టీలు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి. బిజెపి అధ్యక్షుడు బండి సంజయ్ ఓ అడుగు ముందుకు వేసి ఒంటరిగా పోటీ చేసి గెలుస్తామని అంటున్నారు. కాంగ్రెస్ పార్టీ కూడా సొంతంగా అధికారంలోకి వస్తామని అంటోంది. పొత్తులు ఉంటాయని జానారెడ్డి బాంబు పేల్చారు. ఈసారి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్సేనని పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి సహా ఆ పార్టీ నేతలంతా ధీమా వ్యక్తం చేస్తున్నారు. అందుకు తగ్గట్టుగానే అన్ని నియోజకవర్గాల్లో ఆశావహులు ఎక్కువ సంఖ్యలో పోటీలో ఉన్నారు. ఎవరికి వారు తమకే టికెట్ వస్తుందని ఆశిస్తున్నారు. కొందరు నేతలు బహిరంగంగా ప్రకటనలూ చేస్తున్నారు. టికెట్ ఆశిస్తున్న వారిపై అన్ని నియోజకవర్గాల్లో సొంతంగా సర్వేలు చేయిస్తున్నట్లు సమాచారం. రాష్ట్రంలో పార్టీ తీరుపై సర్వే చేయించుకుంటున్నారు. రేవంత్ కూడా తన సొంతంగా సర్వేలు చేయించుకుంటూ అభ్యర్థుల గెలుపోటములు, కాంగ్రెస్ పార్టీ ప్రభావాన్ని అంచనా వేసుకుంటున్నారు. కర్ణాటక ఎన్నికల్లో ప్రచారం చేసేందుకు రేవంత్ అక్కడకు వెళ్లనున్నారు. అక్కడ కాంగ్రెస్ గెలిస్తే.. ఆ ప్రభావం తెలంగాణలోనూ ఉంటుందని ఆయన భావిస్తున్నారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పార్టీని ఎన్నికలకు సిద్ధం చేస్తున్నారు. అందులో భాగంగా ఇప్పటి నుంచే ప్రజల్లో ఉండేలా కార్యక్రమాలకు రూపకల్పన చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆత్మీయ సమ్మేళనాలను ఏప్రిల్ 29 నాటికి పూర్తి కావాలని నేతలను ఆదేశించారు. ఆత్మీయ సమ్మేళనాలను సమన్వయం చేసేందుకు జిల్లాల వారీగా ఇంచార్జిలను కూడా నియమించారు. ఇక.. ఏప్రిల్ 27న పార్టీ ప్లీనరీ సమావేశం జరగనుంది. ఈ ప్లీనరీ సమావేశానికి పార్టీ ఆహ్వానించిన ప్రతినిధులు హాజరవుతారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏప్రిల్ 27న రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి వార్డులో, ప్రతి గ్రామంలో జెండా పండుగ కార్యక్రమాన్ని బీఆర్ఎస్ పార్టీ ఘనంగా నిర్వహించబోతుంది. ఇప్పటికే బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాల నిర్వహణపై వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర మంత్రి కేటీఆర్ ప్రత్యేక దృష్టి పెట్టి పర్యవేక్షిస్తున్నారు. ఆత్మీయ సమ్మేళనాల సక్సస్ కోసం ఎప్పటికప్పుడు పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేస్తున్నారు. బీఆర్ఎస్ అసంతృప్త నేతలు ఏక తాటిపైకి వచ్చారని అధిష్టానం గుర్తించింది. దీంతో బిఆర్ఎస్ కార్యకర్తలు, నేతలు వచ్చే ఎన్నికల్లో యాక్టివ్‌గా పని చేయాలంటే ఆత్మీయ సమ్మేళనాలను కొనసాగించాలని గులాబీ దళం డిసైడ్ అయింది. ఈ ఆత్మీయ సమ్మేళనాలతో నియోజకవర్గ స్థాయిలో గ్రూప్ రాజకీయాలకు చెక్ పెట్టవచ్చని అధిష్టానం ఆలోచనగా తెలుస్తోంది. అలా చేపట్టిన సమ్మేళనాలు పూర్తయ్యాయి.

# అణగారిని వర్గాల ఆశాజ్యోతి



(మొదటి పేజీ తరువాయి) ఆయన పాత్ర ఎనలేనిది. దళితుల సామాజిక, రాజకీయ హక్కుల కోసం ఆయన వాదించారు. 1946లో జవహర్ లాల్ నెహ్రూ ఏర్పాటు చేసిన తాత్కాలిక ప్రభుత్వ కేబినెట్?లో అతి చిన్న వయసులో మంత్రి అయ్యారు. స్వాతంత్య్రం వచ్చిన తర్వాత దేశానికి తొలి కార్మిక మంత్రిగా ఎన్నో సంస్కరణలు తెచ్చారు. 1940 నుంచి 1977 వరకు అఖిల భారత కాంగ్రెస్ కమిటీ(ఏఐసీసీ) అనుబంధ సభ్యునిగా, 1948 నుంచి 1977 వరకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ(సీడబ్ల్యూసీ) ప్రతినిధిగా కూడా పనిచేశాడు. కమ్యూనికేషన్స్, రైల్వే, రవాణా, ఆహార, వ్యవసాయం, రక్షణ వంటి కీలక శాఖల బాధ్యతలు కూడా నిర్వహించారు. దేశంలో హరిత విప్లవం సక్సెస్ చేయడంలో జగ్జీవన్ రామ్ కీలకపాత్ర పోషించారు. అలాగే జనతా పార్టీ ప్రభుత్వంలో 1977 నుంచి 1979 వరకు ఉప ప్రధానమంత్రిగా పనిచేశారు. కాంగ్రెస్(ఇందిరా) పార్టీ అధ్యక్షుడిగా కూడా పనిచేశారు. 1936 నుంచి 1986 వరకు ఐదు దశాబ్దాలకుపైగా చట్ట సభ సభ్యుడిగా కొనసాగడం ప్రపంచ రికార్డు. స్వతంత్ర భారతదేశంలో తొలి ఎన్నికలు జరిగిన 1952 నుంచి ఆయన చనిపోయే 1986 వరకూ పార్లమెంట్ సభ్యుడిగా ఉన్నారు. దేశంలో ఎక్కువ కాలం పనిచేసిన కేబినెట్ మంత్రిగానూ ఆయన రికార్డు సృష్టించారు. ఆయన కుమార్తె మీరా కుమార్ 2009 మరియు 2014 మధ్య లోక్‌సభ స్పీకర్‌గా పనిచేశారు. 1928లో మజ్దూర్ ర్యాలీలో జగ్జీవన్ రామ్ నేతాజీ సుభాష్ చంద్రబోస్ దృష్టిలో పడ్డారు. దళిత హక్కుల కోసమే కాదు.. మానవతా కార్యక్రమాల్లోనూ ఆయన చురుకుగా పాల్గొనే వారు. తాను పాల్గొనడమే కాక అందరినీ చైతన్యపరిచే వారు. 1934లో భారీ భూకంపానికి బీహార్ అతలాకుతలమైతే సామాజికంగా సేవలందించి ఆర్తులను ఆదుకున్నారు. జాతిపిత మహాత్మాగాంధీ అభిప్రాయాలతో జగ్జీవన్ రామ్ ఎక్కువగా ఏకీభవించేవారు. అంటరానితనాన్ని నిర్మూలించడానికి గాంధీ చేసిన ప్రయత్నాల్లో ఆయన చురుగ్గా పాల్గొన్నారు. దేశ స్వాతంత్య్ర పోరాటంలోనూ ముందున్నారు. సత్యాగ్రహం, శాసనోల్లంఘన ఉద్యమం, క్విట్ ఇండియా వంటి ఉద్యమాల్లో గాంధీజీ వెంట నడిచారు. బాబూజీ అని పిలిపించుకున్న ఆయన నడిచిన బాట.. అనుసరించిన ఆదర్శాలు.. చూపిన సంస్కరణ మార్గాలనూ గుర్తుచేసుకుంటూ.. ఆయన జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.


# హిందీ పేపర్ లీకేజీపై ఆరా తీస్తున్నాం: సిపి




**వరంగల్,ఏప్రిల్4(సమసమజాం):** టెన్త్ హిందీ పేపర్ లీక్ పై వరంగల్ సీపీ రంగనాథ్ స్పందించారు. వాట్సాప్‌లో పేపర్ వైరల్ కావడంపై విచారణ చేపడుతున్నామని చెప్పారు. ఇతర జిల్లాల వాట్సాప్‌లోనూ పేపర్ వైరల్ అయిందని తెలిపారు. ఇది పేపర్ లీకైనట్లు కాదని, ఎగ్జామ్ స్టార్ట్ అయిన గంటన్నర తర్వాత పేపర్ బయటకు వచ్చిందన్నారు. వాట్సాప్‌లో ప్రశ్నాపత్రం లోకేషన్ అధారంగా ట్రేస్ చేస్తున్నమని చెప్పారు. పేపర్ లీక్ పై సైబర్ క్రైమ్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారని, ఏ సెంటర్ నుంచి పేపర్ లీక్ అయిందో దర్యాప్తులో తేలుతుందని సీపీ రంగనాథ్ చెప్పారు. ఘటనకు ఎవరు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకుంటామని సీపీ రంగనాథ్ వెల్లడించారు. అయితే తమ పరిధిలో పేపర్ లీక్ కాలేదని వరంగల్, హనుమకొండ డీఈవోలు చెబుతున్నారు. దీనిపై సీపీకి కంప్లైంట్ చేస్తామన్నారు. టెన్త్ హిందీ పేపర్ వాట్సాప్?లో పేపర్ వైరల్ కావడంపై విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆరా తీశారు. వరంగల్, హనుమకొండ డీఈవోలతో ఆమె ఫోన్ లో మాట్లాడారు.

# కరోనాతో అప్రమత్తంగా ఉండండి

## మరో 9మంది మృత్యువాత



**న్యూఢిల్లీ, ఏప్రిల్4(సమసమజాం):** కరోనా మహమ్మారి మళ్లీ విజృంభిస్తున్న క్రమంలో అప్రమత్తంగా ఉండాలని కేంద్రం మరోమారు హెచ్చరించింది. ఇప్పటికే దేశంలోని పలు రాష్ట్రాల్లో కరోనా కేసులు నమోదవుతు న్నాయి. కొన్ని చోట్ల మరణాలు నమోదవుతున్నాయి. గత మూడు రోజులుగా.. రోజుకు 3వేల కొత్త కేసులు నమోదవుతున్నాయి. కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ తెలిపిన తాజా సమాచారం ప్రకారం.. సోమవారం ఉదయం నుంచి మంగళవారం ఉదయం వరకు 1,64 , 740 మంది కరోనా టెస్టులు చేసుకోగా అందులో 3,038 మందికి పాజిటివ్ వచ్చింది. దీంతో దేశంలో కరోనా బారిన పడ్డ వాళ్ల సంఖ్య 4,47,29,284 కి చేరింది. ఇందులో ప్రస్తుతం 21,179 కేసులు యాక్టివ్ గా ఉన్నాయి. గడిచిన 24 గంటల వ్యవధిలో ఢిల్లీ, కేరళ, పంజాబ్ రాష్ట్రాల్లో ఇద్దరు చొప్పున, జమ్మూ కశ్మీర్, మహారాష్ట్ర, ఉత్తరాఖండ్ లో ఒక్కొక్కరు చొప్పున మొత్తం తొమ్మిది మంది చనిపోయారు. దీంతో కరోనా వల్ల చనిపోయిన వాళ్ల సంఖ్య 5,30,901కి చేరింది. కోవిడ్-19 రోజువారీ పాజిటివిటీ రేటు ప్రస్తుతం 6.1 శాతంగా ఉందని, మరణాల రేటు 1.19 శాతంగా నమోదైందని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది.

# వరద ముంపు నివారణ లక్ష్యం

నాలాల అభివృద్ధి పనులపై తలసాని



**హైదరాబాద్,ఏప్రిల్4(సమసమజాం):** వరద ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. ఏటా వర్షాకాలంలో నగరంలో మూసీ కాలువలు పొంగడం వల్ల సమీప ప్రజలకు తీవ్ర ఇబ్బంది కలుగుతోందని అన్నారు. అందుకే నగరంలోని పలునియోజకవర్గాల పరిధిలో ఎస్ఎన్‌డీపీ కార్యక్రమం క్రింద చేపట్టిన నాలాల అభివృద్ధి పనులకు ప్రాధాన్యం ఇచ్చామని అననారు. మంత్రి కెటిఆర్ ప్రత్యేక శ్రద్ధతో వీటిని పూర్తి చేసేందుకు ఆదేశించారని అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వరద ముంపునకు కారణమైన నాలాలపై ఉన్నఅక్రమ నిర్మాణాలను తొలగిస్తామన్నారు. ప్రతి ఏటా వర్షాకాలంలో నాలాకు ఎగువ నుంచి వచ్చే వరదతోముంపునకు గురవుతున్న నాలా పరిసర కాలనీలు, బస్తీలు దీర్ఘకాలికంగా ఉన్న సమస్యకు ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు.. మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ ఆధ్వర్యంలో ఎస్ఎన్‌డీపీ కార్యక్రమంతో శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. వరదలు వచ్చిన సమయంలో జరుగుతున్న ఆస్తి, ప్రాణ నష్టాన్ని నివారించేందుకు శాశ్వత చర్యల తీసుకుంటామని, ఇందుకు ఎన్ని కోట్ల నిధులైనా ఖర్చు చేస్తామని, ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. వరద ముంపుకు ప్రధాన అడ్డంకిగా ఉన్న నాలాలపై అక్రమ నిర్మాణాలు అన్ని తొలగిస్తామని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. దీర్ఘకాలికంగా ఉన్న సమస్యకు ఎస్ఎన్‌డీపీ కార్యక్రమంతో శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. వరదలు వచ్చిన సమయాలలో జరుగుతున్న ఆస్తి, ప్రాణ నష్టాన్ని నివారించేందుకు శాశ్వత చర్యలు చేపట్టినట్లు చెప్పారు. ఎన్ని కోట్ల నిధులైనా ఖర్చు చేస్తామని... ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం మంత్రి తలసాని శ్రీనివాస్ స్పష్టం చేశారు.

# జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం

## పోస్టర్‌ను ఆవిష్కరించిన సజ్జల

**అమరావతి,ఏప్రిల్4(సమసమజాం):** అన్ని వర్గాల అభివఅద్ధే లక్ష్యంగా సీఎం జగన్ పాలన కొనసాగుతోందని వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం ఆయన 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సజ్జల మాట్లాడుతూ, ఏప్రిల్ 7 నుంచి 20 వరకూ రాష్ట్రవ్యాప్తంగా 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమం చేపడుతున్నట్లు వెల్లడించారు.'మా నమ్మకం నువ్వే జగన్ అనే మాట ప్రజల నుండి వచ్చిందని.. అందుకే ఆ పేరుతో కార్యక్రమం చేపట్టామని ఆయన పేర్కొన్నారు. 14 రోజుల పాటు ఈ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. 'ప్రజల జీవితాల్లో మార్పులు తేవాలన్నదే మా ఆశయం. ప్రజలకు జవాబుదారీగా రాజకీయ పార్టీలు ఉండాలి. ప్రజలకు అనుగుణంగా పాలన ఉండాలి. గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి ఉన్న తేడా వివరిస్తాం. సంక్షేమ పథకాలు అమలవుతున్న తీరును తెలియజేస్తాం' అని సజ్జల అన్నారు.'ఏడు లక్షల మంది సైనికులు 14 రోజులు సీఎం జగన్ తరపున ప్రతి కుటుంబానికి వెళ్లబోతున్నారు. 87 శాతం మంది ప్రజలు ప్రభుత్వం నుంచి నేరుగా ప్రయోజనం పొందారు.

# బిఆర్ఎస్‌ను ఇంటికి పంపడం ఖాయం

**కెసిఆర్ సిఎం పదవి మరో ఆరు నెలలే**

**ప్రధాని పర్యటన తరవాత మార్పులు**

**కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి**



**హైదరాబాద్,ఏప్రిల్4(సమసమజాం):** బీఆర్ఎస్ ను బ్రహ్మ దేవుడు కూడా కాపాడలేదని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ పై, కేసీఆర్ పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉండేది ఇంకా ఆరు నెలలేనన్నారు. వచ్చే ఎన్నికల్లో బిజెపి విజయం సాధిస్తుందని అన్నారు. కెసిఆర్‌ను ఇంటికి పంపుడు కూడా ఖయామన్నారు. అధికారంలో ఎవరున్నా అభివృద్ధిని ఆపొద్దని సూచించారు. ఏప్రిల్ 8 సికాంద్రాబాద్ లో మోడీ సభతో పెను మార్పులుంటాయని అన్నారు. ఏప్రిల్ 8న సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ పునర్నిర్మాణం చేస్తున్నామని కిషన్ రెడ్డి వెల్లడించారు. రూ.1400 కోట్లతో జరిగిన డబ్లింగ్ పనులను మోడీ ప్రారంభిస్తారని చెప్పారు. రూ.7764 కోట్లతో చేపట్టే నూతన జాతీయ రహదారులకు ప్రధాని మోడీ భూమి పూజ చేస్తారని తెలిపారు. అలాగే రూ. 1366 కోట్లతో బీబీనగర్ ఎయిమ్స్ నూతన భవనానికి శంకుస్థాపన చేస్తామన్నారు. ట్రిపుల్ ఆర్ రోడ్డు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.500 కోట్లు కేటాయించినా ఇప్పటి వరకు ఒక్క రూపాయి ఇవ్వలేదన్నారు. అనేక అభివృద్ధి పనుల్లో రాష్ట్ర ప్రభుత్వం సహకరించడం లేదని ఆరోపించారు. ఎంఎంటీఎస్ ఫేజ్ 2పై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందన్నారు కిషన్ రెడ్డి. ఎంఎంటీఎస్ ఫేజ్2 పై నాలుగేళ్లుగా రాష్ట్ర ప్రభుత్వానికి లేఖలు రాస్తున్నా స్పందించడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందానికి కట్టుబడి లేకపోడం వల్లే ఎంఎంటీఎస్ ఆలస్యం జరిగిందన్నారు. ఎంఎంటీఎస్ ఫేజ్2 జేఐ కోసం 13 ట్రైన్ లు ప్రారంభిస్తామని చెప్పారు కిషన్ రెడ్డి. ఏప్రిల్ 8న ప్రారంభించనున్న రెండో వందేభారత్ ట్రైన్ వల్ల హైదరాబాద్ టూ తిరుపతి ప్రయాణం మరింత ఈజీ కానుందన్నారు.

# హ్యాట్రిక్ విజయానికి సిద్ధం కావాలి

**బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో ఇంద్రకరణ్**



**నిర్మల్,ఏప్రిల్4(సమసమజాం):** సీఎం కేసీఆర్ నేతృత్వంలో 60 లక్షల సభ్యత్వాలతో బీఆర్ఎస్ జాతీయ పార్టీగా ప్రజాదరణ పొందుతున్నదని రాష్ట్ర అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. హ్యాట్రిక్ విజయానికి సన్నద్ధం కావాలని సూచించారు.మంగళవారం నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలం స్వర్ణలో జరిగిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా హాజరై పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఎవరూ ఊహించని విధంగా సంక్షేమ పథకాలు ప్రజలకు అందుబాటులోకి వచ్చాయన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలనే కాకుండా, ప్రజల అవసరాలను గుర్తించి ఎప్పటికప్పుడు కొత్త పథకాలకు శ్రీకారం చుట్టారన్నా రు. రాష్ట్రంలో అమలవుతున్న అనేక సంక్షేమ పథకాల కారణంగా గతంలో ఎన్నడూ లేనంతగా ప్రజల్లో ఆర్థిక భరోసా కనిపిస్తోందన్నారు. కార్యకర్తలు ఉత్సాహంతో పనిచేసి రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను భారీ మెజారిటీతో గెలిపించు కోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. నాయకులు, కార్యకర్తలు ప్రతి నిత్యం ప్రజాక్షేత్రంలో ఉంటూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకుపోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో పార్టీ జిల్లా ఇన్‌చార్జి వి . గంగాధర్ గౌడ్, ఎమ్మెల్సీ దండె విఠల్, జడ్పీ చైర్‌పర్సన్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# గుజరాత్‌లో 2వేల పెన్షన్ ఇవ్వలేని మోడీ



- **తెలంగాణను ఎలా ఉద్ధరిస్తాడు**
- **ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి జగదీశ్ రెడ్డి**

**నల్లగొండ,ఏప్రిల్4(సమసమజాం):** గుజరాత్‌లో రూ.2వేల పెన్షన్ ఇవ్వలేని మోదీ.. తెలంగాణను ఉద్ధరిస్తాడా అని విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి ప్రశ్నించారు. నల్లగొండ జిల్లా కేతపల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల ముందు కేసీఆర్ ఏవైతే హామీలు ఇచ్చారో.. అధికారంలోకి వచ్చాక అమలు చేశారన్నారు. వేరే జెండాలు ఎజెండాలు ఏ గ్రామానికి వచ్చినా ప్రజలు తిరస్కరించాలన్నారు. ప్రధాని సొంత రాష్ట్రంలో రూ.600 పెన్షన్ ఇస్తున్నారని, తెలంగాణలో దివ్యాంగులకు రూ.3,016, వృద్ధులకు రూ.2,016 ఇస్తున్నారన్నారు. గుజరాత్‌లో కేవలం రైతులకు ఆరు గంటల కరెంట ఇస్తున్నారని, దానికి సైతం మీటర్లు పెట్టి వేలకు వేలు కరెంటు బిల్లులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. కరెంటు లేక సగం మంది రైతులు వ్యవసాయాన్ని బంద్ చేశారన్నారు. మోదీ పన్నుల రూపంలో ప్రజలందరి జేబులు కొడుతున్నారని, వంటగ్యాస్ దగ్గర నుంచి పెట్రోల్, టోల్‌గేట్ చార్జీల పన్నులు పెంచి ప్రజలపై భారం వేస్తున్నారని మండిపడ్డారు. ఒకప్పుడు 3లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండించడమే నల్గొండలో సాధ్యమయ్యేది కాదన్నారు. భారతదేశంలో అత్యధిక ధాన్యం పండించిన జిల్లాగా నల్గొండ జిల్లా చరిత్ర సృష్టించిందని, 45లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండించారన్నారు.కేసీఆర్ చేసిన కృషివల్లే ఇది సాధ్యమైందన్నారు. భారతదేశానికి నల్గొండ జిల్లా అన్నపూర్ణంగా మారిందని, మోదీ పేదల పొట్ట కొడుతూ ఇద్దరు కార్పొరేట్ పెట్టుబడిదారులను పోషిస్తున్నా రన్నారు. మోదీకి ఎదురు మాట్లాడే వారిని జైలుకు పంపిస్తున్నారన్నారు. ఇక కాంగ్రెస్ పార్టీలో రాహుల్ గాంధీని పార్లమెంట్ నుంచి బయటికి నెట్టివేస్తే అడిగే దిక్కు లేకుండా పోయిందన్నారు. ఈ రోజు దేశమంతా కేసీఆర్ వైపు చూస్తోందని, పక్క రాష్ట్రాలైన, కర్ణాటక ,మహారాష్ట్ర ఆంధ్రప్రదేశ్ ప్రజలు రైతులు ఇబ్బంది పడుతున్నారన్నారు. బీఆర్ఎస్ పార్టీ కేసీఆర్‌తోనే దేశాభివృద్ధి సాధ్యమన్నారు.ప్రధాని మోడీ, బీజేపీ పార్టీపై బీఆర్ఎస్ మంత్రి జగదీశ్ రెడ్డి ధ్వజమెత్తారు. కేతపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ఆయన మోడీ పాలనను తీవ్రంగా విమర్శించారు. ఎన్నికల ముందు కేసీఆర్ ఏవైతే హామీలు ఇచ్చారో.. అధికారంలోకి వచ్చాక అవి అమలు చేశారని, గత పాలకులు చేయని అభివృద్ధి కేసీఆర్ చేశారని ప్రజలకు గుర్తు చేశారు. వేరే జెండాలు, ఎజెండాలు ఏ గ్రామానికి వచ్చిన ప్రజలు తిరస్కరించాలని కోరారు. వంటగ్యాస్ దగ్గర నుండి పెట్రోల్, టోల్గేట్ చార్జీల పన్నులు పెంచి ప్రజలపై భారం వేస్తున్నారు. పన్నుల రూపంలో ప్రజలందరి జేబులు కొడుతున్నాడని విముర్శించారు. పక్క రాష్ట్రాలైన కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ రైతులు ఇబ్బంది పడుతూ కేసీఆర్ వైపు చూస్తున్నారని జగదీశ్ రెడ్డి వెల్లడించారు.

# వరంగల్‌లో హిందీ టెన్త్ పేపర్ లీక్

(మొదటి పేజీ తరువాయి) తరగతి హిందీ పరీక్ష పత్రం లీకేజీపై వస్తున్న వార్తలపై వరంగల్ డీఈవో, హనుమకొండ డీఈవోలు తక్షణమే విచారణ జరుపాలని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆదేశాలు జారీ చేశారు. వరంగల్ జిల్లాలో బయటకు వచ్చిన టెన్త్ హిందీ పరీక్ష పేపర్ పై విచారణ చేస్తున్నారు పోలీస్ అధికారులు. బయటకు వచ్చిన పేపర్ అసలుదా.. నకిలీదా.. వాట్సాప్ గ్రూపుల్లో ఎవరు పెట్టారు అనే కోణంలో విచారణ చేస్తున్నారు పోలీసులు.

# పేపర్ లీక్ కేసులో సిట్ స్పీడ్

**గ్రూప్–1 పరీక్ష రాసిన విద్యార్థులపై ఆరా**




**జగిత్యాల,ఏప్రిల్4(సమసమజాం):** టీఎస్ పీఎస్సీ పేపర్ లీక్ కేసులో సిట్ స్పీడ్ పెంచింది. జగిత్యాల జిల్లాలోని మాల్యాల మండలంలో సిట్ ప్రత్యేక దర్యాప్తు చేస్తోంది. గ్రూప్ 1 ఎగ్జామ్ రాసిన అభ్యర్థులను సిట్ జల్లెడ పడుతోంది. మాల్యాల మండలంలో 40 మందికి పైగా గ్రూప్ 1 ఎగ్జామ్ రాసినట్లు గుర్తించిన సిట్.. అభ్యర్థుల శక్తి,సామార్థ్యాలను ప్రశ్నిస్తోంది. సిట్ బృందాలు గ్రూప్ 1 ఎగ్జామ్ రాసిన అభ్యర్థుల ఇళ్లల్లోకి వెళ్లి మరీ ప్రశ్నిస్తున్నాయి. పేపర్ లీక్ కేసులో మంత్రి కేటీఆర్ పీఏ తిరుపతిపై ప్రతిపక్షాలు ఆరోపణలు చేశాయి. తిరుపతి గ్రామంలో చాలా మంది గ్రూప్ 1 ఎగ్జామ్ లో క్వాల్గి÷ అయ్యారని విమర్శలు చేశాయి. ఈ క్రమంలో తిరుపతి సొంత మండలం మాల్యాల మండలంలో సిట్ విచారణ చేస్తోంది. ఇప్పటికే ఈ కేసుకు సంబంధించి టీఎస్ పీఎస్ సీ ఛైర్మన్ జనార్ధన్ రెడ్డిని ఏప్రిల్ 3న మూడున్నర గంటల పాటు విచారించిన సిట్ ఆయన స్టేట్ మెంట్ ను రికార్డ్ చేసింది. ఈ కేసులో అరెస్ట్ అయిన నిందితుల సెల్‌ఫోన్లు, ల్యాప్‌టాప్ లు ఎఫ్ఎస్ఎల్ కు పంపించింది.. ఒకటి రెండు రోజుల్లో నివేదిక రానుంది. సిట్ ఈ కేసుపై స్టేటస్ రిపోర్టును ఏప్రిల్ 11వ తేదీన హైకోర్టుకు సమర్పించనుంది.

# సీపీఎం ఆఫీస్ లోనే తమ్మినేని వర్సెస్ షర్మిల !

(మొదటి పేజీ తరువాయి) ఉంటుందన్నారు. లెఫ్ట్ చరిత్రలోనే ఇది మొదటి ఉమ్మడి సభ అని ఆయన అన్నారు. సీబీఐ నిజాయితీ గల సంస్థ అని మోడీ అన్నారని.. మరి గతంలో కాంగ్రెస్ చెప్పినట్టు వింటుందని ఆయనే విమర్శించారని తమ్మినేని మండిపడ్డారు. రాహుల్ గాంధీ పై మోడీ సర్కార్ కక్ష పూరిత రాజకీయాలు మానుకోవాలన్నారు. అదే విధంగా కవిత తప్పు చేస్తే ఆమెను శిక్షించాలని.. బీఆర్ఎస్ పై కక్ష పూరిత రాజకీయాలకు పాల్పడొద్దని ఆయన అన్నారు. ఇక 30 లక్షల మంది యువత భవిష్యత్తుతో ముడిపడిన పేపర్ లీకేజ్ కేసును సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించాలని తమ్మినేని డిమాండ్ చేశారు. ఈ విషయంలో ప్రభుత్వం ఇద్దరు నిందితులే ఉన్నారని చెప్పడం సరికాదన్నారు. ఇక ఇలా ఉంటే.. షర్మిల వామపక్షాలపై షాకింగ్ కామెంట్స్ చేయడం హాట్ టాపిక్ గా మారింది. బీఆర్ఎస్ కు వామపక్షాలు బీ టీం గా పనిచేశాయని తమ్మినేని సమక్షంలోనే ఆమె సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై లెఫ్ట్ పార్టీలు పోరాటం చేయడం లేదన్నారు. కలిసి పోరాటం చేద్దామని వామపక్షాలు తనను ఎప్పుడు కోరలేదన్నారు ఆమె. కనీసం ఫోన్ చేసి అయినా తనను పిలవలేదని విమర్శించారు. ఇప్పటికైనా రాజకీయాలను పక్కన పెట్టి నిరుద్యోగుల భవిష్యత్ కోసం అన్ని పార్టీలు కలిసి పోరాటం చేయాలని షర్మిల కోరారు.

# 14న అంబేద్కర్ విగ్రహావిష్కరణ

## ఏర్పాట్లపై కెసిఆర్ సమీక్ష

(మొదటి పేజీ తరువాయి) జగ్జీవన్‌రామ్ జీవితం స్ఫూర్తిదాయకమని సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. ఏప్రిల్ 5న బాబు జగ్జీవన్‌రామ్ 116వ జయంతి ఉత్సవాలకు సంబంధించిన పోస్టర్లను మంత్రి హైదరాబాద్‌లోని క్యాంప్ కార్యాలయంలో మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ పేరొందిన స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త అన్నారు. ఆయన సేవలు దేశానికి ఆదర్శమని, దళితుల కోసం పోరాడారన్నారు. దళితుల కోసమే బతికారని, చివరి శ్వాస వరకు ప్రజాసేవలో తరించిన జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకమన్నారు. భారత ప్రజలకు లభించిన అమూల్య రత్నమన్నారు. స్వతంత్ర భారత్‌ను ఈ దేశ సామాజిక స్థితిగతులకు సరిపోయేలా తీర్చిదిద్దడంలో బాబు జగ్జీవన్ రామ్ కృషి ఎంతో ఉందన్నారు. ఆయన దళితుల కోసం చేసిన సేవలు మరువలేనివని అన్నారు. స్వాతంత్ర సమరయోధుడిగా, సంఘ సంస్కర్తగా, ప్రజా నాయకుడిగా జగ్జీవన్ రామ్ ప్రజలకు ఎప్పుడు గుర్తు ఉండిపోతారన్నారు.

# మంత్రి జగదీశ్ రెడ్డితో మాజీ మావోయిస్ట్ భేటీ

**జనజీవన స్రవంతిలోకి రావడం మంచిదని కితాబు**

**హైదరాబాద్,ఏప్రిల్4(సమసమజాం):** మావోయిస్టు ఉద్యమంలో సుదీర్ఘకాలం పనిచేసి, 17 సంవత్సరాలు జైలు జీవితం గడిపిన మాజీ మావోయిస్టు గజ్జల సత్యం రెడ్డి జనజీవన స్రవంతిలోకి రావడం అభినందనీయమని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రిని సత్యంరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ ఏర్పాటు కోసం చేసిన ఉద్యమం అనుభవాలు,రాష్ట్రం ఏర్పడ్డాక అధికారంలోకి వచ్చాక జరిగిన అభివృద్ధి, అమలవుతున్న సంక్షేమ పథకాలను మంత్రి ఆయనకు వివరించారు. అటువంటి తెలంగాణా పునర్నిర్మాణంలో మీరు కూడా భాగస్వామ్యం కావాలని సత్యం రెడ్డికి సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహా రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నేత నామిరెడ్డి యాదగిరి రెడ్డి తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ ఏర్పాటుకు ముందు, తరువాత రాష్ట్రంలో భారీ మార్పు సంభవించిందని మాజీ మావోయిస్టు సత్యం రెడ్డి అన్నారు. ఉద్యమంలోకి వెళ్లేముందు ఉన్న తెలంగాణకు ఇప్పటి తెలంగాణ కు అసలు పోలికే లేదని చెప్పారు. అన్ని రంగాల్లో త్వరితగతిన అభివృద్ధి సాధించిందని పేర్కొన్నారు. ఉద్యమం లో ఉన్నప్పుడు ఉత్తరాది రాష్ట్రాలు చూశానని ప్రస్తుతం తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధి ఆయా రాష్ట్రాల్లో లేదని ఆయన అన్నారు.

# బిజెపిలో మున్నాభాయ్ ఎంబిబిఎస్‌లు

(మొదటి పేజీ తరువాయి)పెద్దఎత్తున చర్చ జరుగుతోంది. ఈ క్రమంలో ఆ రెండింటిని కూడా కోడ్ చేసే విధంగా మంత్రి కేటీఆర్ ఈరోజు ఆసక్తికరమైన ట్వీట్ చేశారు. బీజేపీపై మంత్రి కేటీఆర్ చేసిన ట్వీట్ రాజకీయ సర్కిల్‌లో తీవ్రమైన చర్చకు దారి తీసింది. బీజేపీలో మున్నాభాయ్, రకాలు ఉన్నట్లుగా కనిపిస్తోందన్నారు. తెలంగాణకు చెందిన ఇద్దరు బీజేపీ ఎంపీలు కూడా నకిలీ సర్టిఫికేట్ కలిగి ఉన్నారంటూ కేటీఆర్ తన ట్వీట్ లో ఆరోపించారు.రాజస్థాన్ , తమిళనాడు విశ్వవిద్యాలయాల నుంచి వారికి నకిలీ సర్టిఫికేట్లు ఉన్నాయని ఆరోపణలు ఉన్నాయన్నారు. ఎన్నికల అఫిడవిట్‌లో అబద్ధం చెప్పడం క్రిమినల్ నేరం కాదా అని ప్రశ్నించారు. లోక్ సభ స్పీకర్ దీనిని నిర్ధారించకూడదా దోషులుగా తేలితే అనర్హత వేటు వేయచ్చు కదా అని కేటీఆర్ తన ట్వీట్ లో ప్రశ్నించారు.

# బీహార్,బెంగాల్లో నవమి ఉత్సవాల్లో హింస

**రెండు రాష్ట్రాల సిఎంలపై ఓవైసీ ఆగ్రహం**

**హైదరాబాద్,ఏప్రిల్4(సమసమజాం):** శ్రీ రామనవమి సందర్భంగా బీహార్, పశ్చమబెంగాల్లో జరిగిన హింసాత్మక ఘటనలు దేశ వ్యాప్తంగా రాజకీయాల్లో చర్చనీయాంశమయ్యాయి. బెంగాల్, బీహార్ ప్రభుత్వాలపై విపక్షాలు విరుచుకుపడుతున్నాయి. తాజాగా ఎంఐఎం పార్టీ జాతీయ అధ్యక్షుడు అసదుద్దీన్ ఓవైసీ కూడా నితీష్ కుమార్, మమతా బెనర్జీ ప్రభుత్వాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బీబిహార్, బెంగాల్లో జరిగిన కాల్పులను అరికట్టడంలో రెండు ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని అసదుద్దీన్ ఓవైసీ మండిపడ్డారు. ఏ రాష్ట్రంలో హింస జరిగితే... దానికి ఆ రాష్ట్ర ప్రభుత్వానిదే బాధ్యత అన్నారు. బీహార్?లో సీఎం నితీష్ కుమార్, తేజస్వి యాదవ్‌లు ముస్లింలలో భయాన్ని పెంచుతున్నారని అసదుద్దీన్ ఓవైసీ ఆరోపించారు. నలంద సున్నితమైన జిల్లా అని బీహార్ సిఎం నితీష్ కుమార్‌కు తెలుసని...అక్కడ జరిగిన సంఘటపై ఆయనకు పశ్చాత్తాపం లేదన్నారు. బీహార్ షరీఫ్‌లోని మదర్సా అజీజియాను తగులబెట్టారని..ముస్లింల దుకాణాలను లక్ష్యంగా చేసుకుని దాడులకు పాల్పడ్డారన్నారు. ఇది పక్కా ప్రణాళికతోనే జరిగిందని ఆరోపించారు. బిహార్?లో ఏం జరిగినా రాష్ట్ర ప్రభుత్వానిదే బాధ్యత అని చెప్పారు. బీహార్ కు ఏళ్లుగా ముఖ్యమంత్రిగా ఉన్న నితీష్ కుమార్ హింసాత్మకఘటనలను ఎందుకు ఆపలేకపోయారన్నారు. పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం అయినా... బీహార్ ప్రభుత్వం అయినా..హింసాత్మక ఘటనలకు ఆ రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యమే కారణమన్నారు. కర్ణాటకలో ఇద్రీస్ పాషాపై మూక హత్యలు జరిగినా. ప్రభుత్వం ఏమి చేస్తోందని ప్రశ్నించారు. పశ్చిమ బెంగాల్‌లో జరిగిన హింసాకాండపై సీఎం మమతా బెనర్జీపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మమత బెనర్జీ నిద్రపోతుందా అని ప్రశ్నించారు.

# ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**ప్రాంతీయ సమన్వయకర్తలతో జగన్ భేటీ**

**అమరావతి,ఏప్రిల్4(సమసమజాం):** వైసీపీ ప్రాంతీయ సమన్వయకర్తలతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సమావేశమయ్యారు. పార్టీలో అసంతృప్తులు, నేతల మధ్య విభేదాలపైనా వైసీపీ ప్రాంతీయ సమన్వయకర్తలతో సీఎం జగన్ చర్చించారని సమాచారం. పార్టీ బలోపేతం కోసం తీసుకోవాల్సిన చర్యలపై జగన్ చర్చించినట్లు తెలుస్తోంది. ప్రతి ఒక్కరూ కలసికట్టిగా ముందుకు సాగాలని దిశానిర్దేశం చేశారు. సంక్షేమ పథకాల అమలు, నగదు పంపిణీ, లబ్దిదారుల ఎంపిక తదితర విషయాలను ప్రచారం చేయాలన్నారు. సోమవారం జరిగిన వైసీపీ సమావేశంలో ముందస్తు ఎన్నికలు వచ్చే అవకాశం ఉందన్న వార్తలపై సీఎం జగన్ రెడ్డి కుండబద్ధలు కొట్టారు. ముందస్తు ఎన్నికలు లేవని ఏపీ ముఖ్యమంత్రి తేల్చి చెప్పారు. ఎన్నికలకు ఇంకా 14 నెలలు సమయం ఉందని సీఎం జగన్‌రెడ్డి వర్క్‌షాప్‌లో ఎమ్మెల్యేలకు, మంత్రులకు దిశానిర్దేశర చేయడంతో ప్రస్తుతానికి సీఎం జగన్ రెడ్డికి ముందస్తు ఎన్నికలకు వెళ్లే ఆలోచన లేదని స్పష్టమైంది. ఆ ఒక్క మాటతో వైసీపీ ఎమ్మెల్యేలు జేబులో చేతులు పెట్టుకుని నడుచుకుంటూ వెళ్లిపోయినంత హ్యాపీగా ఫీలయ్యారు. 60 మందికి టికెట్లు ఇవ్వమని ప్రచారం చేస్తున్నారని, విషప్రచారం చేస్తున్నారని జగన్‌రెడ్డి ఎమ్మెల్యేలతో చెప్పడం గమనార్హం. అసత్య ప్రచారాలను మనం తిప్పికొట్టలేకపోతున్నామని ఎమ్మెల్యేలపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతి లబ్దిదారుడిని మన ప్రచారకర్తగా తయారు చేసుకోవాలని, ఆగస్టు నాటికి గడపగడపకు ప్రభుత్వ కార్యక్రమం పూర్తి చేయాలని జగన్‌రెడ్డి ఎమ్మెల్యేలకు, మంత్రులకు దిశానిర్దేశర చేశారు

# ఆత్మనిర్భర్ భారత్ ఓ నినాదమే

**ఆచరణలో మాత్రం అదానీ నిర్భర్ భారత్**

**అవినీతిపరులను వదలొద్దన్నది ఓ జోక్**

**ప్రదాని మోడీని విమర్శిస్తూ కెటిఆర్ ట్వీట్**

**హైదరాబాద్,ఏప్రిల్4(సమసమజాం):** ఆత్మనిర్భర్ భారత్ ఓ నినాదమని.. ఆచరణలో మాత్రం అదానీ నిర్భర్ భారత్‌గా మారిందని ఐటీ పరిశ్రమల మంత్రి కేటీఆర్ సెటర్లు వేశారు. దేశంలో అదానీ గ్రూప్‌నకు 200కు పైగా పోర్టులు, ఎయిర్ పోర్టులు, పవర్ స్టేషన్‌లు, సిమెంట్ ప్లాంట్లు, గనులు, రక్షణ రంగ పరిశ్రమలు, గ్యాస్ పంపిణీ నెట్ వర్క్, ఎలక్ట్రికల్ కంపెనీలు ఉన్నాయని ఓ నివేదిక తెలిపింది. దేశంలోని 23 రాష్ట్రాల పరిధిలో 87 శాతం భూభాగం పరిధిలో ఈ కంపెనీలు ఉంటాయని పేర్కొంది. ఈ నేపథ్యంలో మంగళవారం మంత్రి కేటీఆర్ కేంద్రం ప్రభుత్వం ఇచ్చిన ఆత్మనిర్భర్ నినాదం అదానీ నిర్భర్ భారత్‌గా మారిందని ట్విట్టర్‌లో వ్యాఖ్యానించారు. అవినీతి పరులను ఎవ్వరినీ వదలొద్దంటూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేసిన వ్యాఖ్యలు ఈ శతాబ్దపు జోక్‌గా మంత్రి కేటీఆర్ అభివర్ణించారు. అవినీతి పరులను ఎవరినీ కూడా వదలొద్దని సీబీఐ డైమండ్ జూబ్లీ వేడుకల్లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ చేసిన ప్రసంగించారు. ఈ ప్రసంగంపై మంత్రి కేటీఆర్ వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖలు కొందరికి మినహాయింపులతో అంటూ ఎద్దేవా చేశారు. అదానీ వ్యవహారంలో సీబీఐ సహా కేంద్ర నిఘా సంస్థలు ఏ మాత్రం స్పందించడంలేదని విమర్శలు వినిపిస్తున్న నేపథ్యంలో.. మంత్రి కేటీఆర్ ఈ వ్యాఖ్యలు చేశారు. జై భీమ్, జై తెలంగాణ, జై భారత్.. జై భీమ్, జై తెలంగాణ, జై భారత్ అంటూ మంత్రి కేటీఆర్ అంటూ ట్విట్టర్‌లో పోస్ట్ చేశారు. ఈ నెల 14న సచివాలయం సమీపంలో ఆవిష్కరించనున్న 125 అడుగులు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వీడియోను మంత్రి కేటీఆర్ ట్విట్టర్‌లో షేర్ చేశారు. తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో ఈ నెల 28, 29 తేదీల్లో ఫుడ్ కాంక్లేవ్ –2023 నిర్వహించనున్నట్లుగా కేటీఆర్ తెలిపారు. ప్రగతి భవన్‌లో మంగళవారం ఫుడ్ కాంక్లేవ్ 2023 పోస్టర్‌ను కేటీఆర్ ఆవిష్కరించారు. కాంక్లేవ్‌లో 100 వరకు వ్యవసాయ, ఆహార సంబంధమైన ముఖ్యమైన ప్రతినిధులు చర్చల్లో పాల్గొంటారని వివరించారు. రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించనున్నట్లుగా తెలిపారు. ఈ కాంక్లేవ్ ద్వారా ఇండియా వ్యవసాయ, ఆహార రంగంలో ఉన్న అవకాశాలకు మెరుగు పడుతాయని అన్నారు. కార్యక్రమంలో పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేశ్ రంజన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్ అరుదైన రికార్డు

200పైగా ఎక్కువ సార్లు స్కోర్ చేసిన ధోనీ సేన

# మిస్టర్ కూల్ ధోనీ

## బౌలర్లకు కూల్ వార్నింగ్

**చెన్నై,ఏప్రిల్4(సమసమజాం):** ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్ అరుదైన రికార్డు సృష్టించింది. ఏ జట్టుకు సాధ్యం కానీ రికార్డును ధోని టీమ్ తన ఖాతాలో వేసుకుంది. ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక సార్లు 200 కంటే ఎక్కువ సార్లు స్కోరు చేసిన జట్టుగా సీఎస్కే అవతరించింది. చెన్నై సూపర్ కింగ్స్ ఇప్పటి వరకు 24 సార్లు 200 కు పైగా స్కోరు సాధించడం విశేషం. ఐపీఎల్ 2023లో ఏప్రిల్ 3వ తేదీ సోమవారం లక్నో సూపర్ జెయింట్స్, చెన్నై సూపర్ కింగ్స్ మధ్య మ్యాచ్ జరిగింది. ఇందులో చెన్నై సూపర్ కింగ్స్ 217 పరుగులు సాధించింది. ఓపెనర్లు రుతురాజ్ గైక్వాడ్ ( 31 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్సులతో 57 పరుగులు), డేవాన్ కాన్వే (29 బంతుల్లో 5 ఫోర్లు,2 సిక్సులతో 47 పరుగులు), శివమ్ దుబె ( 13 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సులు 27 పరుగులు) సాధించారు. దీంతో చెన్నై సూపర్



కింగ్స్ 217 పరుగులు చేసింది. 200 కంటే ఎక్కువ పరుగులు చేయడం చెన్నైకు ఇది 24వ సారి కావడం విశేషం. ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్ ఇప్పటి వరకు 5 సార్లు 220 కంటే ఎక్కువ స్కోర్లు సాధించింది. మరో 5 సార్లు 210 నుంచి 220 వరకు స్కోర్లు చేసింది.మిగిలినవన్నీ 200 నుంచి 210 స్కోర్లు.

**చెన్నై,ఏప్రిల్4(సమసమజాం):** భారత మాజీ కెప్టెన్ ఎమ్ఎస్ ధోనీకి 'మిస్టర్ కూల్' అని పేరు. ఎలాంటి పరిస్థితుల్లోనైనా ఒత్తిడికి లోనవకుండా శాంతంగా ఆలోచిస్తాడు. టీం ఏలాంటి పరిస్థితిలో ఉన్నా ప్రశాంతత కోల్పోడని అంటారు. అలాంటి ధోనీకి కూడా చెన్నై బౌలర్లు అసహనం కలిగించారు. దాంతో ఆగ్రహించిన ధోనీ చెన్నై బౌలర్లకు స్వీట్ వార్నింగ్ ఇచ్చాడు. ఇప్పుడా వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. చెపాక్ స్టేడియంలో లక్నోతో జరిగిన మ్యాచ్ లో చెన్నై జట్టు12 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యా?చ్ లో చెన్నై బౌలర్లు ఎక్స్ ట్రాలు ఇస్తూ, లైన్ అండ్ లెంగ్త్ కోల్పోయి పరుగులు ఇచ్చేశారు. దాంతో సులభంగా గెలవాల్సిన మ్యాచ్ కాస్త చివరికి ఉత్కంఠంగా మారింది. ఈ మ్యాచ్ లో చెన్నై బౌలర్లు ఎక్స్ ట్రాల రూపంలో ఏకంగా 18 పరుగులు ఇచ్చేశారు. అందులో 13 వైడ్ లు, 3 నోబాల్స్ ఉన్నాయి. దీనిపై ధోనీ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశాడు. 'మా బౌలింగ్ విభాగం చాలా మెరుగుపడాలి. ఎక్స్ ట్రాలు ఇవ్వడం కరెక్ట్ కాదు. అది ఎప్పటికైనా టీంకు పెద్ద దెబ్బ. బౌలర్లు నో బాల్స్, వైడ్లు వేయడం



తగ్గించుకోవాలి. ఇది ఇలానే జరిగితే వాళ్లు మరొకరి కెప్టెన్సీలో ఆడాల్సి వస్తుంద'ని నవ్వుతూనే హెచ్చరించారు.

# ఆర్సీబికి పెద్ద దెబ్బ

## గాయంతో జట్టుకు దూరమైన పటీదార్



**బెంగళూరు,ఏప్రిల్4(సమసమజాం):** ఐపీఎల్ ఫ్రాంచైజీ రాయల్ చాలెంజర్స్ బెంగళూరుకు ఆరంభంలోనే పెద్ద దెబ్బ తగిలింది. గత సీజన్‌లో అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకున్న రజత్ పటీదార్ గాయం కారణంగా ఐపీఎల్ నుంచి తప్పుకున్నాడు. ఆర్సీబీ ఈ విషయాన్ని ధ్రువీకరించింది. గత సీజన్‌లో లక్నో సూపర్ జెయింట్స్‌కు ఆడిన రజత్ 8 మ్యాచుల్లో 333 పరుగులు చేశాడు. గత సీజన్ ప్లే ఆఫ్స్‌లో అద్భుతమైన సెంచరీతో ఆకట్టుకున్నాడు. దేశవాళీ సీజన్‌లో మధ్యప్రదేశ్‌కు ఆడుతున్న పటీదార్ మంచి ఫామ్‌లో ఉన్నాడు. గాయాలతో బాధపడుతున్న రజత్ పటీదార్ దురదృష్టవశాత్తు ఐపీఎల్ 2023కి దూరమైనట్టు ఆర్సీబీ తెలిపింది. అతడు త్వరగా కోలుకోవాలని ఆంకాక్షించింది. రజత్ స్థానంలో ప్రత్యామ్నాయ ఆటగాడిని ఇప్పుడే ఎంపిక చేయకూడదని కోచ్‌లు, మేనేజ్‌మెంట్ నిర్ణయించినట్టు పేర్కొంది. ముంబై ఇండియన్స్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లో ఆర్సీబీ పటీదార్ స్థానంలో దినేశ్ కార్తీక్‌ను బరిలోకి దింపింది. ఆ మ్యాచ్‌లో కార్తీక్ మూడు బంతులు ఆడి డకౌట్ అయ్యాడు. పటీదార్ లేకపోవడంతో టాపార్డర్‌లో ఆర్సీబీ÷ర్ పవర్‌కు కొంత దెబ్బే. పటీదార్ స్థానాన్ని భర్తీ చేసేందుకు ఆర్సీబీకి ఇప్పుడు ఇద్దరు ఇద్దరు ఇండియన్ ఆటగాళ్లు అనూజ్ రావత్, సుయాష్ ప్రభుదేశాయ్ మాత్రమే ఉన్నారు. వీరిద్దరిలో ఒకరిని మాత్రమే ఎంచుకోవాల్సి ఉంటుంది.



# డోప్ టెస్టులో లిఫ్టర్ సంజిత చాను విఫలం

## నాలుగేళ్ల నిషేధం విధింపు

**న్యూఢిల్లీ,ఏప్రిల్4(సమసమజాం):** కామన్వెల్త్ గేమ్స్‌లో రెండు సార్లు బంగారు పతకాలు గెలిచిన భారత వెయిట్ లిఫ్టర్ సంజిత చాను డోప్ టెస్టులో విఫలమైంది. దాంతో ఆమెపై నాలుగేళ్ల నిషేధం విధించారు. అనబాలిక్ స్టెరాయిడ్, డ్రోస్టనోలోన్ మెటబాలైట్ అనే డ్రగ్స్.. వరల్డ్ యాంటీ డోపింగ్ ఏజెన్సీకి చెందిన నిషేధ మాదకద్రవ్యాల జాబితాలో ఉన్నాయి.అయితే, సంజిత చానుకు ఇటీవల నిర్వహించిన డోపింగ్ టెస్టులో ఆమె.. అనబాలిక్ స్టెరాయిడ్, డ్రోస్టనోలోన్ మెటబాలైట్ అనే డ్రగ్స్ తీసుకున్నట్లుగా తేలింది. దాంతో ఆమెపై నిషేధం విధించారు. సంజిత చానుపై తాజాగా నాలుగేళ్లపాటు నిషేధం విధించిన విషయాన్ని ఇండియన్ వెయిట్ లిఫ్టింగ్ ఫెడరేషన్ అధ్యక్షుడు సహదేవ్ యాదవ్ వెల్లడించారు. మణిపూర్‌కు చెందిన వెయిట్ లిఫ్టర్ సంజిత చాను తాజా డోపింగ్ టెస్టుపై స్పందించాల్సి ఉంది. కాగా, సంజిత 2014, 2018 కామన్‌వెల్త్ గేమ్స్‌లో ఆమె స్వర్ణ పతకాన్ని సాధించింది.




# కిసీ కా భాయ్ కిసీ కి జాన్'

## 'ఏంటమ్మా' వీడియో సాంగ్ విడుదల

### సల్మాన్, వెంకీలతో రామ్‌చరణ్ లుంగీ డ్యాన్స్



బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్ ఖాన్, టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి కుటుంబాల మధ్య చాలాకాలంగా సత్సంధాలు ఉన్న విషయం తెలిసిందే. అందుకే చిరంజీవి హీరోగా నటించిన 'గాఢ్ ఫాదర్'లో సల్మాన్ ఓ కీలక పాత్రలో నటించాడు. అది కూడా ఎటువంటి రెమ్యూనరేషన్ తీసుకోకుండా నటించాడు. దీంతో సల్మాన్ నటించే 'కిసీ కా భాయ్ కిసీ కి జాన్' మూవీలో రామ్ చరణ్ అతిథి పాత్రలో నటించబోతున్నా డంటూ ప్రచారం జరిగింది. పూజా హేగ్డే హీరోయిన్‌గా నటిస్తోన్న ఈ చిత్రంలో వెంకటేశ్ ఓ ముఖ్య పాత్రలో నటించాడు. ఈ తరుణంలోనే ఈ మూవీలోని 'ఏంటమ్మా' పాటకి సంబంధించిన టీజర్‌ని ఏప్రిల్ 4న విడుదల చేశారు. అందులో.. సల్మాన్, వెంకీ లుంగీలో ఉండి.. స్టేజ్‌పై డ్యాన్స్ చేస్తుండగా.. ఓ వ్యక్తి పైకి వెళ్లడం వెనుక నుంచి చూపించారు. దీంతో అది రామ్‌చరణ్ అనే అంటూ ప్రచారం ఊపందుకుంది. అయితే.. అందరూ అనుకున్నదే నిజమైంది. ఈ పూర్తి సాంగ్ మూవీ టీం తాజాగా విడుదల చేసింది. అది 'ఏంటమ్మా' అంటూ తెలుగు లిరిక్‌తో ప్రారంభమవ్వడం విశేషం. అలాగే.. కొన్ని చోట్ల 'ఈ రోజు వేడుకలా ఉంటుంది.. ఉంటుంది. నాచేంగే ఊటకర్కే లుంగీ (లుంగీని ఎత్తికట్టి డ్యాన్స్ చేస్తే)' అని ఉంది. దీంతో బాలీవుడ్ మూవీలో తెలుగు లిరిక్ రావడం, తెలుగు స్టార్స్ అందులో నటించడంతో ఈ పాట ప్రస్తుతం యూట్యూబ్‌లో ట్రెండ్ అవుతోంది. దీంతో యాష్ట్యాగ్స్ ట్రెండ్ అవుతున్నాయి. 'కిసీ కా భాయ్ కిసీ కి జాన్'లోని 'ఏంటమ్మా' వీడియో సాంగ్ తెలుగు సినీ అభిమానులకు స్పెషల్ ట్రీట్ అనే చెప్పాలి. ఒకేసారి ముగ్గురు స్టార్లు కాలు కదపడంతో ఈ పాటను చూసి, మెగా అభిమానులతో పాటు తెలుగు ప్రేక్షకులు అందరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. పసుపు చొక్కా, తెలుపు లుంగీలో రామ్‌చరణ్ స్టైలిష్ ఎంట్రీ అదిరిపోయింది. విడుదల తర్వాత పెద్ద తెరపై ఈ పాట కచ్చితంగా ఆకట్టుకుంటుందని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. కాగా.. ఈ మూవీ ఏప్రిల్ 21న విడుదల కానుంది.

# దేవిశ్రీ.. శ్రీమతి కోసం వేట

## దూరపు బంధువుల అమ్మాయికి వల



టాలీవుడ్‌లో మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్‌లర్స్ లిస్ట్‌లో నుంచి దేవిశ్రీ ప్రసాద్ బయటికి వచ్చేస్తున్నాడా అంటే ఔననే సమాధానం వస్తోంది. త్వరలోనే దేవి శ్రీమతితో ఇంకెప్పుడు పెళ్లి అని అనే వారందరి నోటికి తాళం వేయబోతున్నాడని అంటున్నారు. గతంలో పలుమార్లు దేవిశ్రీ ప్రసాద్‌కు సంబంధించి పెళ్లి వార్తలు వైరల్ అయ్యాయి. ఒకసారి హాట్ బ్యూటీ, నటిగా, నిర్మాతగా పేరొందిన ఛార్మీని పెళ్లి చేసుకోబోతున్నట్లుగా వార్తలు వచ్చాయి. ఆ తర్వాత యంగ్ హీరోయిన్ పూజిత పొన్నాడ పేరు వినిపించింది. కానీ అవేవీ కార్యరూపం దాల్చలేదు. ఇప్పుడు దేవిశ్రీ వయస్సు 43 సంవత్సరాలు. ఈ మధ్యకాలంలో పెళ్లంటే చాలు.. మాట దాట వేస్తున్న ఈ రాక్‌స్టార్ పెళ్లికి సంబంధించి ఇప్పుడు మరోసారి వార్తలు టాక్ ఆఫ్ ద ఇండస్ట్రీ అవుతున్నాయి. అయితే ఇప్పుడు వినిపిస్తున్న వార్తల ప్రకారం.. ఇప్పుడాయన పెళ్లి చేసుకోబోయేది సెలబ్రిటీని కాదు. ఎందుకంటే, దేవిశ్రీ విషయంలో హీరోయిన్ల పేర్లు, సింగర్స్ పేర్లు అలా వినిపించాయి కాబట్టి.. ఇప్పుడు కూడా ఆయన ఏ సెలబ్రిటీని పెళ్లి చేసుకోబోతున్నాడో? అనేలా అంతా అనుకోవడం సహజమే. కానీ కోలీవుడ్ మీడియా ప్రకారం.. ఆయన మనువాడపోయే అమ్మాయి సెలబ్రిటీ కాదని, బంధువుల అమ్మాయి అని తెలుస్తోంది. దేవిశ్రీకి దూరపు బంధువు అవుతుందని, వరసకు మరదలు అవుతుందని అంటున్నారు. అంతే కాదు, ఇద్దరి మధ్య ఏజ్ గ్యాప్ 17 సంవత్సరాలు ఉంటుందని కూడా ప్రస్తుతానికైతే వార్తలు వినవస్తున్నాయి. మరి ఈ వార్తలలో ఎంత నిజముందనేది తెలియాల్సి ఉంది.

# సమంత కామెంట్స్..వైరల్



సమంతతో విడిపోయిన తర్వాత నటుడు నాగచైతన్యపై అనేక రూమర్స్ వస్తున్న విషయం తెలిసిందే. శోభిత ధూళిపాళ తో నాగచైతన్య డేటింగ్‌లో ఉన్నారంటూ టాలీవుడ్ , పలు వెబ్‌సైట్లలో సైతం వార్తలు పుట్టుకొచ్చాయి. అయితే ఆ వార్తలపై ఇప్పటి వరకూ ఎలాంటి క్లారిటీ లేదు. ఈ నేపథ్యంలోనే వీరిద్దరి రిలేషన్ షిప్‌పై నటి సమంత చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. తన వ్యక్తిగత జీవితం తాలూకు అనేక విషయాలపై నిర్మొహమాటంగా అభిప్రాయాల్ని వ్యక్తం చేస్తోంది. ఇటీవల నాగచైతన్యతో తన దాంపత్య జీవితంపై షాకింగ్ కామెంట్స్ చేసిన విషయం తెలిసిందే.ఇప్పుడు నాగచైతన్య-శోభిత డేటింగ్‌పై నటి స్పందించిందంటూ పలు వెబ్‌సైట్లలో వార్తలు వచ్చాయి. 'ఎవరు ఎవరితో రిలేషన్ షిప్ లో ఉన్నారనేది నేను పట్టించుకోను. ప్రేమకు విలువ ఇవ్వనివారు ఎంతమందితో డేటింగ్ చేసినా, చివరికి కన్నీళ్లే మిగులుతాయి. కనీసం ఆ అమ్మాయి అయినా సంతోషంగా ఉండాలి. తన ప్రవర్తన మార్చుకుని, అమ్మాయిని నొప్పించకుండా చూసుకుంటే అది అందరికీ మంచిది' అన్నది ఆ వార్తల సారాంశం. ప్రస్తుతం ఈ కామెంట్లు వైరల్ అవుతున్నాయి. కాగా, ఈ కామెంట్లపై సామ్ స్పందించారు. తాను ఎప్పుడూ ఇలాంటి వ్యాఖ్యలు చేయలేదంటూ ట్విట్టర్ ద్వారా క్లారిటీ ఇచ్చారు. సమంత నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం 'శాకుంతలం'. ఏప్రిల్ 14న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో చిత్ర ప్రమోషన్స్‌లో భాగంగా సామ్ వరుస ఇంటర్వ్యూల్లో పాల్గొంటోంది.

# దసరా విజయంతో నిర్మాత చెరుకూరి హ్యాపీ




## దర్శకుడు శ్రీకాంత్‌కు ఖరీదైన కారు బహుమతి

ఈమధ్య దర్శకులకి హీరోలు ఖరీదైన నజరానాలు ఇస్తున్నారు. చిత్రం విజయం సాధిస్తే దర్శకులకు బహుమతులు అందిస్తున్నారు. ఈ సంప్రదాయం ఇప్పటిది కాదు.. ఎప్పటి నుంచో ఉంది. సినిమా తీసిన దర్శకుడికి సర్‌ప్రైజ్ ఇవ్వడం మన హీరోల, నిర్మాతల వంతుగా వస్తుంది. ఇప్పుడలానే 'దసరా' తో బంపర్ హిట్ కొట్టిన దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కు కాస్ట్లీ గిఫ్ట్‌తో సర్‌ప్రైజ్ చేశారు నిర్మాత. వాస్తవానికి నానికి గత కొంతకాలంగా సరైన హిట్ లేదు. మంచి సినిమాలను చేస్తున్నాడనే పేరు మాత్రం సంపాదించుకుంటు న్నాడు కానీ.. కమర్షియల్‌గా మాత్రం నాని హిట్ కొట్టలేకపోతున్నాడు. అలాంటి నానికి తొలి చిత్రంతోనే మెమరబుల్ హిట్ ఇచ్చాడు శ్రీకాంత్ ఓదెల. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్ స్కూల్ నుంచి వచ్చిన ఈ కుర్రాడు.. మొదటి సినిమానే పాన్ ఇండియాగా తెరకెక్కించి.. అందరి మన్ననలను అందుకుంటున్నాడు. గురువు సుకుమార్ నుంచి కూడా అద్భుతమైన ప్రశంసలను అందుకున్న దర్శకుడు శ్రీకాంత్‌ని ఇప్పుడు 'దసరా' చిత్ర నిర్మాత ఊహించని గిఫ్ట్‌తో సర్‌ప్రైజ్ చేశారు. సుమారు రూ. 80 లక్షల విలువ చేసే బీఎండబ్ల్యూ కారుని గిఫ్ట్‌గా ఇచ్చారట. ఈ విషయం తాజాగా టాలీవుడ్ సర్కిల్స్‌లో వైరల్ అవుతోంది. అంతా.. హీరో నుంచి 'దసరా' దర్శకుడికి గిఫ్ట్ వస్తుందని ఊహిస్తున్న సమయంలో.. ఇలా నిర్మాత అందరికీ షాకిచ్చారు. అందుకు కారణం లేకపోలేదు. ఇప్పటి వరకు ఎస్ఎల్‌వి సినిమాస్ బ్యానర్‌పై వచ్చిన సినిమాలన్నీ బాక్సాఫీస్ వద్ద సరైన విజయాన్ని అందుకోలేక పోయాయి. ఏడాదికి రెండు మూడు సినిమాలు చేస్తున్నా.. కమర్షియల్‌గా మాత్రం నిర్మాత సుధాకర్ చెరుకూరి ఒక్క సినిమా కూడా వర్కవుట్ కాలేదనే చెప్పుకోవాలి. ఈ మధ్యకాలంలో ఈ బ్యానర్ నుంచి వచ్చిన సినిమాలు బాక్సాఫీస్ వద్ద ఘోర పరాజయాన్ని చవిచూశాయి. ఇలాంటి సమయంలో.. తన బ్యానర్‌కు పాన్ ఇండియా స్థాయిలో పేరు.. తనకు కమర్షియల్‌కు సక్సెస్ ఇచ్చిన శ్రీకాంత్‌ని.. నిర్మాత సుధాకర్ ఇలా సర్‌ప్రైజ్ చేశారని అంటున్నారు. శ్రీకాంత్ ఓదెలకు మాత్రమే కాకుండా.. ఈ సినిమాకు పనిచేసిన కీ మెంబర్స్ అందరికీ తలో 10 గ్రాముల గోల్డ్ కాయిన్స్ బహుమతిగా ఇచ్చారనేలా టాక్ నడుస్తుంది. ఇదంతా చూస్తుంటే.. నిర్మాత సుధాకర్ చెరుకూరి 'దసరా' సక్సెస్‌తో ఎంత ఆనందంగా ఉన్నారో అర్థమవుతుంది.

Edited, Printed, Published & owned by **GOSUKONDA PRUDHVIRAJU**, Published From, H.No. 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, TELANGANA,
Printed at **Panidhar PUBLICATIONS**. H.NO: 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, Editor: **GOSUKONDA PRUDHVIRAJU**,
RNI.TELTEL/2016/ 73311, Cell:8464816456 Email: samasamajamdaily@gmail.com, Website: www.samasamajam.in